# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :184 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 21-09-2024 | పేజీలు:4 వెల: 2.00


## మనుషుల్లో 3,600కు పైగా ఫుడ్ ప్యాకేజింగ్ రసాయనాలు

న్యూఢిల్లీ,ఆహార ప్యాకేజీ లేదా తయారీలో వాడే 3,600కు పైగా రసాయనాలను మనుషుల శరీరాల్లో గుర్తించినట్టు జర్నల్ ఆఫ్ ఎక్స్‌పోజర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఎపిడెమియాలజీలో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది. ఇందులో సుమారు 100 దాకా ఆరోగ్యానికి హానికరమైనవి ఉన్నాయని అధ్యయనానికి నేతృత్వం వహించిన బిర్గిట్ గుయెకా తెలిపారు. వీటిలో పీఎఫ్ఏఎస్, బిస్ఫెనాల్ ఎ లాంటి నిషేధిత జాబితాలో ఉన్న రసాయనాలు ఉన్నాయన్నారు.గతంలో సుమారు 14 వేల ఫుడ్ కాంటాక్ట్ కెమికల్స్‌ను పరిశోధకులు గుర్తించారు. ఇవి వివిధ రకాల ప్యాకేజింగ్ పదార్థాలు, వంట పాత్రల నుంచి ఆహారంలో కలిసిపోయే సామర్థ్యం ఉన్నవి. అయితే తాజాగా కనుగొన్న 3600 రసాయనాలు ఫుడ్ ప్యాకేజింగ్ ద్వారానే శరీరంలోకి చొచ్చుకు వెళ్లాయని అధ్యయనం తేల్చలేకపోయిందని.. ఇందుకు ఇతర కారణాలు ఉండొచ్చని గుయె కా అభిప్రాయపడ్డారు. పీఎఫ్ఏఎస్ రసాయనాలకు అనేక ఆరోగ్య సమస్యలకు సంబంధం ఉందని తెలిపారు. ప్యాకేజీ సామగ్రిని ఎక్కువ సేపు వాడొద్దని, ప్యాకేజ్డ్ ఆహారాన్ని వేడి చేయడాన్ని నివారించాలని ఆమె ప్రజలకు సలహా ఇచ్చారు.

## హైడ్రాకు అధునాతన యంత్రాలు...



హైదరాబాద్,హైదరాబాదులోని చెరువుల్లో కట్టిన అక్రమ కట్టడాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్ననేపథ్యంలో ఇప్ప టికే 26 ప్రాంతాల్లో 300కు పైగా అక్రమ కట్టాలను హైడ్రా కూల్చివేసింది. ఇప్పటి వరకు కూల్చినవాటిలో ఆరంతస్తుల భవనమే ఎత్తైనది. త్వరలోనే 20 నుంచి 30 అంతస్తుల అక్రమ కట్టడాలను కూడా కూల్చివేసే సందర్భం రావచ్చని హైడ్రా భావిస్తున్నది.. దీంతో ఈ ఎతైన సౌధాలను నేలమట్టం చేయగల సామర్థ్యం ఉన్న అధునాతన యంత్రాలను సమకూర్చుకునేందుకు టెండర్లకు నోటిఫికేషన్ విడుదల చేసింది.మరోవైపు హైడ్రాకు చెందిన ఓ అధికారి మాట్లాడుతూ చెరువులు, ప్రభుత్వ భూముల్లో కొందరు ప్రముఖులు నిర్మాణాలను చేపట్టారని తెలిపారు.

వాటిని గంట నుంచి మూడు గంటల వ్యవధిలోనే కూల్చాల్సి ఉంటుందని లేకపోతే వారు కోర్టులను ఆశ్రయించి స్టే తెచ్చుకుంటారని చెప్పారు. ఎన్ కన్వెన్షన్ ను కూల్చేటప్పుడు కూడా ఇలాంటి సమస్యే వస్తుందని ముందే ఊహించామనిఅందుకే ముందు రోజు 3డీ చిత్రంతో ఆన్ లైన్ లో నమూనా కూల్చివేతను చేపట్టామని మరుసటి రోజున ఉదయం 10 గంటల్లోపు కట్టడాన్ని కూల్చివేశామని తెలిపారు.కూల్చివేతల్లో ఆలస్యం, సమస్యలు ఉండకూడదనే సరైన యంత్రాలను, సంస్థలను సమకూర్చుకుంటున్నామని చెప్పారు. కూల్చివేతలకు నాలుగు గంటలకు ముందు మాత్రమే కాంట్రాక్టర్ కు పిలుపు వెళ్తుందని తెలిపారు. కాంట్రాక్టు పొందిన సంస్థలు ఓఆర్ఆర్ పరిధిలో ఎక్కడికైనా వారి వాహనాలను తీసుకెళ్లాల్సి ఉంటుందని చెప్పారు.కాగా, కూల్చివేతల వ్యర్థాలను తొలగించేందుకు కూడా టెండర్లను ఆహ్వానించింది. వ్యర్థాలను తొలగించడంతో పాటు చెరువుల్లో పూడిక మట్టిని కూడా వెలికి తీయాలని ప్రభుత్వం నిర్ణయించింది. శేరిలింగంపల్లి ప్రాంతంలో ఉన్న నాలుగు చెరువులను పూర్వస్థితికి తీసుకొచ్చేందుకు టెండర్లు పిలిచామని హైడ్రా అధికారులు వెల్లడించారు.

## ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్‌కు ఊరట..

హైదరాబాద్,ఓటుకు నోటు కేసులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికు ఊరట లభించింది. ఈ కేసులో బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి వేసిన పిటిషన్ కేవలం అపోహ మీద ఆధాపడి దాఖలైందని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. విచారణను ప్రభావితం చేశారనడానికి ఆధారాలు, సాక్ష్యాలు లేవు కాబట్టి.. పిటిషన్‌ను ఈ దశలో ఎంటర్‌టైన్ చేయడం లేదని వెల్లడించింది. ప్రతివాదిగా ఉన్న రేవంత్ రెడ్డి విచారణను ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవు. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటే పిటిషనర్ మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చునని తీర్పునిచ్చింది సుప్రీం కోర్టు. అలాగే ఈ కేసు ప్రాసిక్యూషన్‌లో సీఎం రేవంత్‌ను జోక్యం చేసుకోవద్దని ఆదేశించింది. ఏసీబీ కూడా ఈ కేసు, ప్రాసిక్యూషన్‌కి సంబంధించి ప్రతివాదిగా ఉన్న రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దని స్పష్టం చేసింది. స్పెషల్ ప్రాసిక్యూటర్‌కి ఏసీబీ కూడా పూర్తి సహకారం ఇవ్వాలని తెలిపింది. అటు సుప్రీంకోర్టు జడ్జి పర్యవేక్షణలో ప్రాసిక్యూటర్ పనిచేయాలన్న అభ్యర్థనను కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.రేవంత్ రెడ్డి హోంమంత్రిగా ఉన్నారని.. ఓటుకు నోటు కేసు దర్యాప్తు చేస్తున్న సంస్థ ఏసీబీ నేరుగా ఆయన పరిధిలోనే ఉంటుందన్న బీఆర్ఎస్ నేతల తరపున న్యాయవాదులు వాదించగా.. హైకోర్టును మార్చినా



సరే.. దర్యాప్తు సంస్థ అదే ఉంటుందని పేర్కొంటూ సుప్రీం కోర్టు జడ్జి ధీటుగా బదులిచ్చారు. ఇక బీఆర్ఎస్ నేతల తరపున వాదనలు సీనియర్ న్యాయవాది ఆర్యామ సుందరం, డీఎస్ నాయుడు కోర్టుకు వినిపించిన సంగతి తెలిసిందే. మరోవైపు పీసీసీ నేత ఫేస్ బుక్ పోస్టును వాదనల్లో ప్రస్తావించారు పిటిషనర్ తరపు న్యాయవాదులు. అయితే సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం పీసీసీ చీఫ్‌గా లేరని ప్రభుత్వ తరపు న్యాయవాది సుప్రీం కోర్టుకు తెలిపారు. దీంతో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు, క్షమాపణలను ధర్మాసనం తీర్పులో ప్రస్తావించింది.

## రంగంలోకి కవిత.. రీఎంట్రీకి ముహూర్తం ఫిక్స్!

హైదరాబాద్,కవిత రాజకీయ రీఎంట్రీకి ముహూర్తం ఫిక్స్ అయ్యిందా? కీలక నేతల నుంచి ఆమెకు సానుకూల సంకేతాలు వచ్చాయా? సెంటిమెంట్‌ని కవిత నమ్ముకున్నారా? లోకల్ బాడీ ఎన్నికలే ఈమెకు టాస్కా? స్థానిక ఎన్నికల్లో పార్టీని గట్టెక్కిస్తే.. అధ్యక్షురాలి పీఠం దక్కేనా? ఇదే చర్చ బీఆర్ఎస్‌లో జోరుగా సాగుతోంది.రాజకీయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మళ్లీ యాక్టివ్ కానుంది. దీనికి సంబంధించి గ్రౌండ్ వర్క్ వేగంగా జరిగింది. గడిచిన వారంరోజులుగా తన నివాసంలో పార్టీకి చెందిన కీలక నేతలతో మంతనాలు సాగించారామె. వారి నుంచి సానుకూలంగా స్పందన వచ్చింది.ఎప్పుడు? ఎలా? చేయాలన్న దానిపై చర్చలు జరిపారు. పార్టీ నేతల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్న ఆమె, ఆయా విషయాలను పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ల నున్నారు. ఏమైనా మార్పులు చేర్పులు చేసిన తర్వాత బరిలోకి దిగనున్నారు. అంతా అనుకున్నట్లు జరిగితే అక్టోబర్ ఒకటి లేదా రెండు ముహూర్తం పెట్టినట్టు గులాబీ వర్గాలు చెబుతున్నాయి.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు పెట్టింది పేరు బతుకమ్మ. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత బతుకమ్మ సంబరాలను రాష్ట్రవ్యాప్తంగా వేడుకలను నిర్వహించింది బీఆర్ఎస్ సర్కార్. బతుకమ్మ అంటే కవిత.. కవిత అంటే బతుకమ్మ అనే విధంగా క్రియేట్ చేసుకుంది. బతుకమ్మ పండుగను ప్రపంచవ్యాప్తంగా తిరిగి పరిచయం చేసింది కవిత. పొలిటికల్ రీఎంట్రీకి బతుకమ్మ ఫెస్టివల్‌ను ఉపయోగించుకోవాలనే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.ముఖ్యంగా మహిళలను ఆకట్టుకోవాలని ఆలోచన చేస్తోంది బీఆర్ఎస్. కవిత అయితే కరెక్ట్‌గా సెట్ అవుతుందన్నది ఆ పార్టీ ఆలోచన. అంతేకాదు స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీకి సహాయ పడుతుందని అంచనా వేస్తోంది. ఈ క్రమంలో అక్టోబరు ఒకటి లేదా రెండున



ముహూర్తం ఫిక్స్ చేసినట్టు ఆ పార్టీ అంతర్గత సమాచారం.సింపుల్‌గా చెప్పాలంటే కవిత రీఎంట్రీ ఆమెకొక పెద్ద టాస్క్. (సినిమాటిక్‌గా చెప్పాలంటే.. బాహుబలి సినిమాలో కుంతల రాజ్యం బాధ్యతలు చేపట్టాలంటే కాళకేయుడ్ని వధించిన వారికే పగ్గాలంటూ శివగామి చేసిన స్టేట్‌మెంట్ లాంటిది).కవిత రీఎంట్రీతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కారు పుంజుకుంటే ఆమెకే పగ్గాలు అప్పగించే ఛాన్స్ ఉందని అంటున్నారు. మరికొందరు మాత్రం ఆమె జాతీయ రాజకీయాలైతే బెటరని అంటున్నారు. గతంలో కూడా తన వాణి బలంగా వినిపించిందని అంటున్నారు.తెలంగాణలో రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కలిపించారు. మహిళల ఓటు బ్యాంకు కాంగ్రెస్ పడుతుందని ఆ పార్టీ బలంగా నమ్ముతోంది. దాన్ని విడగొట్టాలన్నది కవిత స్కెచ్‌గా చెబుతున్నారు. అందుకే బతుకమ్మ ఫెస్టివల్‌ను వేదికగా మార్చుకుందన్నది కొందరి నేతల మాట. రీఎంట్రీ సమయంలో లిక్కర్ స్కామ్ గురించి ఆమె క్లారిటీ ఇచ్చే అవకాశముందని ఆ పార్టీ వర్గాల మాట.

## అది ఫోర్త్ సిటీ కాదు.. అది ఫోర్ బ్రదర్స్ సిటీ.. కేటీఆర్ ఎద్దెవా



హైదరాబాద్ : ఫ్యూచర్ సిటీ.. ఫోర్త్ సిటీ పేరిట రేవంత్ సర్కార్ పేదల భూములపై కన్నేసింది. ఫోర్త్ సిటీ మాటున వేల ఎకరాలు గుంజుకునేందుకు కసరత్తు మొదలు పెట్టింది కాంగ్రెస్ సర్కార్. అడ్డగోలు అలైన్‌మెంట్‌తో.. పేదల అనుమతి లేకుండా వారి భూములను స్వాధీనం చేసుకునేందుకు రేవంత్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి తీరుపై బాధిత గ్రామాల ప్రజలు, రైతులు కన్నెర్ర జేస్తున్నారు.అయితే రంగారెడ్డి జిల్లా వెల్దండ, మాడ్గుల మండలాల్లోని కుందారం భూములపై అరాచకకాండ రాజ్యమేలుతున్నదని నమస్తే తెలంగాణ దినపత్రిక ఒక ప్రత్యేక కథనం ప్రచురించింది. ఈ కథనాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. అది ఫోర్త్ సిటీ కాదు.. అది ఫోర్ బ్రదర్స్ సిటీ అని కేటీఆర్ ఎద్దెవా చేశారు. రియల్ ఎస్టేట్ మాఫియా అనే హ్యాష్ ట్యాగ్ జతపరిచారు కేటీఆర్.మారిన ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌తో లబ్ధి పొందేందుకు వీలుగా 400 ఎకరాలను చెరపట్టడమే లక్ష్యంగా దళారీ దందా సాగుతున్నది. ఓ కీలకనేత సోదరులు, సంబంధీకులూ వీరిలో ఉన్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. 'భూములిస్తారా.. మేమే లాక్కోవాల్నా' అని రైతులను బెదిరించి ఇప్పటికే అడ్డికి పావుసేరుగా వంద ఎకరాలు కొనేశారు. 'కబ్జా స్వాధీన పత్రం' అంటూ ప్రపంచంలో ఎక్కడా లేని పత్రాలపై సంతకాలు చేయించుకుని ప్రైవేటు ఒప్పందాలు చేసుకుంటున్నారు. నయీం అనుచరులను దింపి మాట విననివ రైతులను బెదిరిస్తున్నారు. అజలాపురం నుంచి కుందారం తండా దాక ఇదే భయానక వాతావరణం!కుందారం భూములపై కన్నేసిన 'బిగ్-బ్రదర్స్' వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ఇందులో భాగంగానే ఒకవైపు ట్రిపుల్-ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌లో మార్పు చేశారు. దీంతోపాటు ఆమనగల్-రావిర్యాల గ్రీన్‌ఫీల్డ్ 300 ఫీట్ల రహదారిని కూడా దీనికి సమీపంలోనే ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో మరోవైపు కొందరు వ్యక్తులను రంగంలోకి దించి పెద్దఎత్తున భూములను కొనుగోలు చేస్తున్నారు. ఇందులోనే నయీం అనుచరులు కీలకపాత్ర పోషిస్తున్నట్టు గ్రామస్తులు కొందరు తెలిపారు. ముఖ్యంగా ఓఆర్సీ, పాసు పుస్తకాలు లేకుండా కబ్జాలో ఉన్న రైతులను ముందుగా టార్గెట్ చేశారు. 'ఎలాగూ మీకు డాక్యుమెంట్లు లేవు ఎంతోకొంతకు అమ్ముకుంటే ఇప్పుడు పైసలొస్తయి. లేదంటే భూమి నుంచి వెళ్లగొడ్తరు. మేం ఎలాగోలా సీసీఎల్ఏలో రికార్డుల్లో నమోదు చేసుకుంటాం' అని చెప్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.భూములియ్యబోమని మొండికేసిన వారిని బెదిరిస్తున్నారు. వాస్తవానికి ఇక్కడ ఎకరా రూ.30 లక్షల నుంచి 40 లక్షల వరకు ధర పలుకుతుండగా కేవలం రూ.3-4 లక్షలకే కొనుగోలు చేసుకొని, ప్రైవేటు ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఆపై ఓఆర్సీ ఉండి, భూమిపై ఉన్న వారిని కూడా బెదిరిస్తున్నారు. రికార్డుల్లో తక్కువ ఉండి, కబ్జాలో ఎక్కువ ఉన్నందున మొత్తానికి ఒక రేటు నిర్ధారించి కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటివరకు సుమారు వందెకరాలకు పైగా భూమిని ఇలా కొనుగోలు చేసినట్టు సమాచారం. అయితే ఓఆర్సీ ఉండి పాసు పుస్తకాలు లేకుండా, కబ్జా మీద లేనివారు ఇప్పుడు వీరిచుట్టూ తిరుగుతున్నారు. మాకు ఓఆర్సీ ఉంది.. పైసలు మాకియ్యాలి అంటూ వేడుకున్నా కనికరించడంలేదని కొందరు రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.

### కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్ : రైతులకు, కౌలురైతులకు ఇద్దరికీ రైతుభరోసా ఇస్తామంటూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఒట్టిదేనని తేలిపోయింది. ఇద్దరికీ ఇవ్వడం కుదరదని, ఎవరో ఒకరికి మాత్రమే రైతుభరోసా ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుండబద్దలు కొట్టిన విషయం తెలిసిందే.ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఓడ దాటేదాక ఓడ మల్లన్న, ఓడ దాటకా బోడి మల్లన్న అన్నటుంది కాంగ్రెస్ పాలనా అని తీవ్రంగా విమర్శించారు. అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకిస్తున్నారు ఇప్పుడు. రైతు భరోసా, రుణమాఫీ పై ఎన్నికల వేల బీరాలు పలికి ముఖ్యమంత్రి ఇప్పుడు నేల చూపులు చూస్తున్నాడని ధ్వజమెత్తారు కేటీఆర్.

### మంత్రి తుమ్మల వ్యాఖ్యలతో కౌలు రైతులు అయోమయం..

తాజాగా రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతన్నలను అయోమయానికి గురిచేస్తున్నాయి. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని కుండా బద్దలు కొట్టాడు. కౌలు రైతులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మొన్న రుణమాఫీ పేరిట మోసం చేశారు. నిన్న వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టారు. నేడు కౌలు రైతుకు భరోసా ఇవ్వలేమని చేతులెత్తేస్తారా..? అంటూ కాంగ్రెస్ సర్కార్‌ను కేటీఆర్ కడిగి పారేశారు.

### గద్దెనెక్కాక గొంతు కోసిన వారిని అస్సలు వదిలిపెట్టరు..

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పిందేంటి..? చేస్తున్నదేంటి..? 420 హామీల్లో ఒక్కో వాగ్దానాన్ని సీఎం పాతరేస్తున్నారు..? చేతకానప్పుడు హామీలు ఇవ్వడమెందుకు..? అధికారంలోకి రాగానే మాటతప్పడమెందుకు..? ఇది ముమ్మాటికీ మోసం.. నయవంచన.. తెలంగాణ రైతులు దేన్నైనా క్షమిస్తారు కానీనమ్మించి ద్రోహం చేస్తే ఎట్టిపరిస్థితుల్లో క్షమించరు. గద్దెనెక్కాక గొంతు కోసిన వారిని అస్సలు వదిలిపెట్టరు. ఈ వెన్నుపోటుకు ముఖ్యమంత్రి మూల్యం చెల్లించుకోక తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.

## పోక్సో కేసు వర్తిస్తుందా..? జానీ మాస్టర్ వివాదంపై నిర్మాత సీ కల్యాణ్



హైదరాబాద్, కొరియోగ్రఫర్ జానీ మాస్టర్ డ్యాన్సర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన సినీ ఇండస్ట్రీలో కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో ఇప్పటికే జానీమాస్టర్‌పై ఐపీసీ సెక్షన్ 376, 506, 323(2)తోపాటు పోక్సో కేసులు కూడా నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో సైబరాబాద్ పోలీసుల బృందం జానీ మాస్టర్‌ను గోవాలో అదుపులోకి తీసుకుని.. ఇవాళ ఉదయం హైదరాబాద్‌కు తరలించారు. ఇదిలా ఉంటే తాజాగా ఈ వివాదంపై ప్రముఖ నిర్మాత సీ కల్యాణ్ స్పందించారు.సీ కల్యాణ్ ఈ అంశంపై ఓ చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. జానీమాస్టర్ వివాదంలో కేసు నమోదైంది. ఇండస్ట్రీలో ఒక సమస్య పరిష్కారం చేసేటప్పుడు ఒకవేళ అన్యాయం జరిగితే తర్వాత పోలీసుల దగ్గరకెళ్లాలి. లేదంటే మొదటే పోలీసుల దగ్గరికెళ్లి ఉండొచ్చు. నిజంగా ఆ అమ్మాయికి అన్యాయం జరిగిందా..? లేదా అనే దానిపై చాలా మంది వీటికి సంబంధం లేనోళ్లు కూడా ఎవరు నచ్చినట్టు వాళ్లు ఊహించుకుని రాసేస్తున్నారు. ఏది న్యాయం, ఏది అన్యాయనేది రేపు కోర్టు తీర్పు వచ్చిన తర్వాత తెలుస్తుంది. దీని వెనుక పెద్ద కుట్ర జరుగుతుందనిపిస్తుందన్నారు.ఇలా ఇండస్ట్రీకి చెడు జరుగుతుందేంటి అనే దానిపై నాలుగైదురోజుల నుంచి ఎంక్వైరీ చేస్తున్నా.. ఏంటిది ఏం జరిగిందని తెలుసుకుంటే. ఆ అమ్మాయిని రేపు చేశారంటారు.. పోక్సో కేసు పెట్టారంటారు. అసలు పోక్సో కేసు ఈ ఘటనకు ఎలా వర్తిస్తుందనేది నాకర్థం కాలేదని సీ కల్యాణ్ అన్నారు. ఆ అమ్మాయికి ఇప్పుడు 21 సంవత్సరాలు మేజర్. ఆ అమ్మాయి వచ్చి ఐదేళ్ల కింద నన్ను రేప్ చేశాడని ఇప్పుడొచ్చి కేసు పెడితే వర్తిస్తుందా..? దీన్ని పొలిటిక్స్‌లోకి తీసుకెళ్తూ.. మరోవైపు జిహాదీలంటున్నారు. సినిమా ఇండస్ట్రీలో కులం లేదు. మాదంతా సినిమా కులం. ఈ విషయాన్ని రకరకాల విషయాల్లోకి ఎందుకు తీసుకెళ్తున్నారో అర్థం కావడం లేదన్నారు సీ కల్యాణ్.

## దీదీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

బెంగాల్:పశ్చిమ బెంగాల్‌లో వరదలకు దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ కారణమని సీఎం మమతా బెనర్జీ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు. జార?ండ్ సరిహద్దును మూసివేయాలని నిర్ణయించారు. ఈ మేరకు మూడు రోజుల పాటు సరిహద్దులను మూసివేయాలంటూ అధికారులను దీదీ ఆదేశించారు.గురువా రం పూర్వ మిడ్నాపూర్, హౌరా జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్ని మమతా బెనర్జీ సందర్శించిన విషయం తెలిసిందే. పశ్చిమ బెంగాల్‌లో వరదలకు దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ (డీవీసీ) కారణమని ఆరోపించారు. ఇష్టమున్నట్టు నీటిని దిగువకు విడుదల చేశారన్నారు. ఇదంతా పక్కా ప్లాన్ ప్రకారమే జరిగిందని ఆరోపించారు. కేంద్రం ఆడుతున్న నాటకంలో ఇదొక కుట్రగా ఆమె పేర్కొన్నారు.



## చంద్రబాబుపై ఏపీ హైకోర్టులో ఫిర్యాదు

తిరుమల: తిరుమల లడ్డూ ప్రసాదంలో స్వచ్ఛమైన నెయ్యికి బదులు జంతువుల కొవ్వులతో తయారు చేసిన నెయ్యిని వాడారని ఏపీ సీఎం చంద్రబాబు చేసిన ఆరోపణలపై వైసీపీ తీవ్రంగా స్పందించింది. దీనిపై వైసీపీ తరఫు న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు. ప్రసాదాల్లో జంతువుల కొవ్వు కలిపారని సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై సిట్టింగ్ జడ్జి లేదా ఒక కమిటీని వేసి విచారణ జరిపించాలని హైకోర్టును కోరారు.వైసీపీ తరఫు న్యాయవాదులు చేసిన ఫిర్యాదుపై ఏపీ హైకోర్టు సానుకూలంగా స్పందించింది. పిల్ దాఖలు చేస్తే బుధవారం నాడు వాదనలు వింటామని స్పష్టం చేసింది. కాగా, తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో స్వచ్ఛమైన ఆవు నెయ్యికి బదులు జంతువుల కొవ్వుతో చేసిన నెయ్యిని వాడారని ఏపీ సీఎం చంద్రబాబు నీచమైన ఆరోపణలు చేశారని టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి గురువారం తీవ్రంగా మండిపడ్డారు.దేశంలో ఏ రాజకీయ నాయకుడు మాట్లాడని నీచాతినీచమైన మాటలను చంద్రబాబు మాట్లాడారని వైవీ సుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక హిందువుగా వేంకటేశ్వర స్వామిని కలియుగ ప్రత్యక్ష దైవంగా భావించి పూజ చేస్తానని, కాబట్టి వేంకటేశ్వర స్వామి పాదాల చెంత తన కుటుంబంతో



సహా వచ్చి ప్రమాణం చేస్తానని అన్నారు. మీరు కూడా అలాగే ప్రమాణం చేస్తారా అని సవాలు విసిరారు. చంద్రబాబు ఆరోపించినట్లుగా తమ పాలనలో ఎలాంటి అక్రమాలు జరగలేదని స్పష్టం చేశారు. మీరు వేసిన నిందలకు కట్టుబడి ఉంటే వచ్చి ప్రమాణం చేయాలని అన్నారు. లేదంటే భక్తుల మనోభావాలు దెబ్బతీసినందుకు చట్టపరంగా, న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

సంపాదకీయం

శనివారం 21-09-2024

# వంద రోజుల అసహనం, అపనమ్మకం

నరేంద్ర మోడీ సర్కారు మూడో దఫా పాలనకు వంద రోజులు నిండిన పేరుతో హడావుడి చేయాలని బిజెపి, సంఘపరివార్‌లు ఎంత హంగామా చేసినా వాస్తవాలు మాత్రం వెక్కిరించేలా గోచరిస్తున్నాయి. నిజానికి మూడోసారి వచ్చిన ప్రభుత్వానికి ఇవేవీ పెద్ద సందర్భాలు అవసరం లేదు. అయితే ఈ సారి కేంద్రంలో ఎన్‌డిఎ సర్కారు ఏర్పడిన తీరులోనే ఆ బండారం దాగుంది. నాలుగు వందల జపంతో మొదలై చివరకు అందులో సగం దగ్గర ఆగి అన్య పక్షాల మద్దతుపై ఆధారపడి రాజ్యం చేయవలసిన రాజకీయ దురవస్థ అడుగడుగునా అడ్డు చక్రం వేస్తున్నది. లాంఛనంగా జరపాల్సిన ఈ వంద రోజుల వేడుకను పెద్ద ఉత్సవంలా ప్రచారం చేసుకోవడంలోనే బలహీనత స్పష్టమవుతుంది. ఒకసారి నెట్ పరికిస్తే అన్ని ఇంగ్లీషు పత్రికలలోనూ చాలా జరిగిపోయిందని రైటప్పులు రాయించుకోవడం, అందరూ అచ్చు గుద్దినట్టు ఒకే జాబితా రాయడం బట్టి వాటికి ఎలాంటి ఆదేశాలు వచ్చిందీ తెలిసిపోతుంది. మంగళవారం నాడు మోడీ 'సుభద్ర' పేరుతో ఒక పథకం ప్రారంభిస్తూ తాము ఎన్ని చేశామో ఏకరువు పెట్టారు. నిజానికి ఈ అపనమ్మకం ఎన్నికల ఫలితాలు రాకముందే మొదలైంది. రాబోయే వంద రోజులలో ఏం చేయాలనేది ముందే గత ప్రభుత్వమే చర్చకు పెట్టడం వంటి ప్రహసనం గతంలో ఎన్నడూ జరిగి వుండదేమో! కానీ మోడీ మోతకు అవన్నీ అవసరమైనాయి. ముందే నిర్ణయించాము గనక ఆ వంద రోజుల పనులు చేశామని ఆయన ఇప్పుడు చెప్పుకుంటున్నారు. మరోవైపున హోంమంత్రి అమిత్‌షా కూడా అదే పనిలో వున్నారు. మూడు కోట్ల కొత్త ఇళ్ల నిర్మాణం, యువతకు సహాయ పడేందుకు రెండు లక్షల కోట్ల సహాయం, గ్రామాలకు రోడ్లు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, కొత్త పెన్షన్ పథకం, 11 లక్షల మంది మహిళలను లక్షాధికారి దీదీలను చేయడం, రైతులకు సహాయం%ఔ% ఇలా చాలా జాబితా చదివారు. నిజానికి ఇందులో చాలా భాగం గతంలో అమలు కానివీ, ఇప్పుడు కూడా స్పష్టత లేనివే. వచ్చిన మేరకు కూడా ఉద్యమాల ఒత్తిడికి జంకి మొక్కుబడిగా ప్రకటించినవి వున్నాయి. పదేళ్ల తర్వాత కూడా గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయలేకపోయామని ప్రధాని పరోక్షంగా ఒప్పుకుంటున్నారన్నమాట. ఇక నిరుద్యోగం ప్రపంచంలో ఎక్కడా లేనంత రికార్డు స్థాయిలో వుంటే వారి పేరిట కార్పొరేట్లకు నెల జీతం జమ చేయడం ఓ విపరీత విధానం. వీటినే మహత్తర విజయాలుగా మోడీ సర్కారు గానీ ఆయన పార్టీగానీ ప్రచారం చేసుకోవడం, ఎన్‌డిఎ భాగస్వాములుగా వున్న పార్టీలు వంత పాడటం హాస్యాస్పదం. ఇదేగాక విదేశాంగ విధానంలోనూ గొప్ప ఫలితాలు సాధించినట్టు మరో ప్రచారం.

ఉత్తుత్తి ఊసులు

నిజానికి ఈ గొప్పల వెనక నిజాలేమిటో ప్రతి రోజూ అనేక రూపాల్లో వెల్లడవుతూనే వచ్చింది. పెన్షన్ పథకమే తీసుకుంటే కేంద్రం ప్రకటించిన నూతన ఫార్ములా పాత సీసాలో పాత సారా తప్ప మరేమీ కాదని ఉద్యోగ సంఘాలన్నీ తోసిపుచ్చాయి. గిరిజన గ్రామాల అనుసంధానానికి అంత ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడంలో ఉద్దేశం అక్కడ సహజ సంపదలను కొల్లగొట్టే కార్పొరేట్లకు సౌలభ్యం కలిగించడం, మావోయిస్టుల ఎన్‌కౌంటర్లకై సాయుధ దళాలను పంపించడం తప్ప మరొకటి కాదని మీడియాలో వ్యాఖ్యలు వచ్చాయి. గిరిజనుల ఉద్యమాలను అణచివేయడం సరేసరి. పైగా మహా సంపన్నులపై పన్నులతో ప్రభుత్వానికి అదాయం పెంచుకోలేని స్థితిలో ఖనిజాలను సహజ సంపదలను దోచుకోవడం మాత్రమే మార్గంగా కేంద్రం భావిస్తున్నది. ఆ హక్కు కార్పొరేట్లకు కల్పించి వారి వత్తాసు పొందాలనుకుంటున్నది. రైతాంగ ఆందోళనలను, న్యాయమైన కోర్కెలను దారుణ నిర్బంధానికి గురిచేసిన మోడీ సర్కారు ఇప్పుడేదో వారి కోసం విదిలించడమే విశేషంగా చెప్పుకోవడం ఇంకా వింత. సాగించిన ఆ నిర్బంధం చాలనట్టు బిజెపి ఎంపీ కంగనా రనౌత్ రైతాంగ ఆందోళనను అణచివేయకపోవడం వల్ల బంగ్లాదేశ్‌లో వంటి పరిస్థితి వచ్చి వుండేదని నోరు పారేసుకుని తర్వాత మౌన ముద్ర వహించాల్సి వచ్చింది. ఆ పార్టీయే తాళం వేయక తప్పలేదంటే ఎంత ఘోరంగా మాట్లాడారో తెలుస్తుంది. అయితే అవి ఆమె మాటలే కాదు, ఆ పార్టీ వాస్తవ ఆలోచనలు కూడా. స్టాక్ మార్కెట్ రెండు మూడు సార్లు ఒడుదుడుకులకు గురై రూ. రెండు మూడు లక్షల కోట్లు నష్టపోగా ఈ వంద రోజుల సమీక్షలలో మాత్రం అదేదో ఉరుకులు పరుగుల మీద సాగినట్టు పచ్చి అవాస్తవాలు రాయించుకుంటున్నారు.

ఇంటా బయటా రివర్స్‌లే

పైన పటారం లోన లొటారంలా ఇవన్నీ చేస్తున్నా అసలు సంగతి అయ్యవార్లకు తెలుసన్నట్టు తయారైంది బిజెపి, ఆరెస్సెస్ అగ్రనేతల వ్యవహారం. ఫలితాలు వచ్చిన కొద్ది రోజుల్లోనే మోడీపై ఆరెస్సెస్ బాసులకు నమ్మకం తగ్గిందనే కథలు వెలువడ్డాయి. వాటిపై నామకార్థంగా ఖండనలు వదిలినా అవి కూడా మరింతగా అనుమానాలు పెంచే తరహాలో సాగాయి. ఎవరూ దేవుడు కాదనీ, ఎప్పుడూ ఒకరినే తాము నెత్తిన పెట్టుకోమని కూడా వారు అన్యాపదేశంగా మోడీకి సంకేతాలు పంపారు. మోడీ హవాకు ఎదురు లేదనుకున్నప్పుడు పూర్తిగా ఆకాశానికెత్తిన ఆరెస్సెస్ సంచాలకులు ఆధిక్యత రాకపోయేసరకి అమాంతం ప్లేటు మార్చడం ఆశ్చర్యమేమీ కాదు. వారికి ప్రాథమికంగా అధికారం చలాయించడం, తమ మతతత్వ ఎజెండా చలామణి చేయడం ముఖ్యం. అంటరానితనం, అసమానతలు పోవాలని సూక్తులు చెబుతూనే హిందూ మతం మాత్రమే అన్నిటికన్నా ఉదారమైందని మోహన్ భగవత్ మాట్లాడ్డం ఎవరూ నమ్మే విషయం కాదు. ఎందుకంటే భయంకరమైన కుల వివక్ష లేకుండా ఆ మతం లేదనీ, దాంతో రాజకీయం నడిపే పరివార్ వుండదనీ అందరికీ తెలుసు. కానీ ఏదో విధంగా తమ అసంతృప్తినీ కొరతనూ బయటపెట్టడానికి అదే సమయంలో తమ మధ్య ఏదో తేడా వుందనే భ్రమ కలిగించడానికి ఇవన్నీ చేశారు. చేస్తారు కూడా. కాని ఇవన్నీ తమ మత రాజకీయాల కొనసాగింపుకే. నాగపూర్‌కు అంటే వారి కేంద్ర స్థానానికి ఇష్టుడైన మాజీ బిజెపి అధ్యక్షుడు, మూడో దఫా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఒకడుగు ముందుకేసి తనకు ప్రధాని పదవి ఆఫర్ వచ్చినట్టు బహిరంగంగా ప్రకటించారు. ఆయన చెప్పిన లేదా మీడియా వ్యాఖ్యానించిన ప్రకారం ప్రతిపక్షాలు ఆ ఆఫర్ ఇచ్చాయట. నాకు పరివార్ అన్నీ చేసింది గనక మోడీ నాయకత్వాన్ని ఎందుకు వదలిపెడతాను అని ఆయన అన్నప్పటికీ నిజానికి ఈ విషయం బయట పెట్టడంలోనే అసలు వ్యూహం వుంది. ప్రధాని పీఠానికి కూడా ప్రత్యా మ్నాయ నాయకులున్నారని చెప్పడం వుంది. విదేశాలలో ఏదో ఘనత వున్నట్టు చూపించాలనులకుంటే రష్యా, ఉక్రెయిన్ పర్యటనల ఉబలాటం బెడిసి కొట్టింది. దాన్ని చక్కదిద్దడానికి మంత్రి జయశంకర్ చాలక స్వయంగా మోడీనే మళ్లీ రంగంలోకి దిగక తప్పలేదు. ఇదేగాక మూడోసారి గెలుపు తర్వాత బిజెపి నేతలు ఇష్టానుసారం మాట్లాడటం, కంగనా రనౌత్, బ్రిజ్ భూషణ్ దర్శన్ సింగ్‌తో సహా పలువురు ఆంక్షలకు గురి కావడంలో

# కాంగ్రెస్‌కు కేజ్రీ దెబ్బ..కామన్ మ్యానే అక్కడ డిసైడింగ్ ఫ్యాక్టర్..?

హర్యానా:హర్యానాలో తమ గెలుపుపై కాంగ్రెస్‌కు అనుమానాలున్నాయా..? గెలుస్తామో లేదో అన్న భయం నెలకొందా..? కాంగ్రెస్ ఇంతలా భయపడటానికి కారణం ఎవరు..? బీజేపీని ఈ ఎన్నికల్లో కొట్టి అధికారం చేజిక్కించుకోవాలంటే కాంగ్రెస్ మెట్టు దిగక తప్పదా..? కాంగ్రెస్ విజయాన్ని ఎవరు అడ్డుకునే అవకాశం ఉంది..? హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల వేడి తారాస్థాయికి చేరుకుంది. ఈసారి హర్యానాలో తమ విజయం నల్లేరుపై నడకే అని కాంగ్రెస్ భావిస్తున్న నేపథ్యంలో ఒక్కసారిగా ఆపార్టీలో గెలుపుపై అనుమానాలు మొదలయ్యాయి. హర్యానాలో కాంగ్రెస్ విజయానికి శాపంలా మారింది ఆమ్ ఆద్మీ పార్టీ. నిన్న మొన్నటి వరకు అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ కూటమితో కలిసి వస్తుందని.. దీంతో ఇండియా కూటమి గెలుపు తథ్యమని భావించారు. కానీ సీట్ల పంపకాల విషయంపై జరిగిన చర్చలు విఫలమయ్యాయి. ఇరు పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో కథ మొదటికి చేరింది. %ఖుతీఖుఖు ఖంంవఎశ్రీఎ వశ్రీవష్ణిఱశీఅ 2024 ూాూా ం +తీశీఖఱఅస్త్ర ూతీవంవఅవ ఱఅ ర్ఘీవ ూజుఖుతీఎం జశీఅఎవతీఅ ూఎశీఅస్త్ర జశీఅస్త్రతీవంం ూఖుఎవతీం% నెల్లూరులో అందుకే ఓడాం – అనిల్ కు జగన్ కీలక బాధ్యతలు..!! నెల్లూరులో అందుకే ఓడాం – అనిల్ కు జగన్ కీలక బాధ్యతలు..!! సీట్ల పంపకాల్లో... హర్యానా అసెంబ్లీ సీట్ల కోసం కాంగ్రెస్ ఆమ్ ఆద్మీ పార్టీ మధ్య జరిగిన చర్చల్లో భాగంగా కేజ్రీ పార్టీ అధిక సీట్లను తమకు కేటాయించడమే కాకుండా అందులో కొన్ని ప్రధాన నియోజకవర్గాలను ఇవ్వాలనే డిమాండ్ కాంగ్రెస్ ముందు ఉంచింది. అయితే దీనికి కాంగ్రెస్ ససేమిరా అని చెప్పడంతో ఆమ్ ఆద్మీ పార్టీ ఒంటరిగా బరిలోకి దిగేందుకు డిసైడ్ అయ్యింది. 2019లో ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ చేసిన 46 స్థానాల్లో ఒక్క స్థానం కూడా గెలవకపోవడం,పైగా 1శాతం కంటే తక్కువగా ఓట్లు రావడాన్ని కాంగ్రెస్ సాకుగా చూపిస్తోంది. అయితే అప్పటి ఆమ్ ఆద్మీ పార్టీ కాదని ఇప్పుడున్నది బలమైన ఆమ్ ఆద్మీ పార్టీ అనే విషయాన్ని కాంగ్రెస్ మరిచిపోతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. %ూఎఱజూ% ఇదిలా ఉంటే నువ్వా నేనా అన్న రేంజ్‌లో కాంగ్రెస్ బీజేపీ మధ్య పోరు ఉన్నప్పుడు ఆమ్ ఆద్మీ పార్టీ బీజేపీ వ్యతిరేక ఓటును తనవైపు మరల్చుకునే ప్రమాదం ఉందని, ఇదే జరిగితే కాంగ్రెస్ కలలు బూడిదలో పోసిన పన్నీరులా మిగిలిపోతుందని విశ్లేషకులు చెబుతున్నారు.కచ్చితంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఓట్లను చీలుస్తుందని తద్వారా బీజేపీకి అడ్వాంటేజ్ అవుతుందని చెబుతున్నారు. ఇప్పుడు ఇదే కాంగ్రెస్ భయానికి కారణం అవుతోంది. ముంబాయి నటి కేసులో క్లూ ఇచ్చిన డీజీపీ, తప్పు చేసింది ఎవరైనా సరే ? ముంబాయి నటి కేసులో క్లూ ఇచ్చిన డీజీపీ, తప్పు చేసింది ఎవరైనా సరే ? కేజ్రీవాల్ జైలు ఎపిసోడ్ పై సింపతీ ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జైలులో ఉండి విడుదల కావడం, ఆ తర్వాత సీఎం పదవికి రాజీనామా చేయడం వంటి అంశాలు కచ్చితంగా హర్యానా ఎన్నికల్లో ప్రభావం చూపుతాయి.ఇప్పటికే ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు హర్యానాలో ఇదే అంశాన్ని లేవనెత్తుతూ సానుభూతి పొందుతూ ప్రజల మద్దతును మూటగట్టుకుంటున్నారు. ఇంకా ఎన్నికల ప్రచారం షెడ్యూల్ విడుదల కావాల్సి ఉన్నప్పటికీ, ఆప్ నేతలు మాత్రం కొన్ని వ్యూహాత్మక నియోజకవర్గాల్లో అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. అక్కడ బీజేపీని ఎండగట్టేందుకు కేజ్రీవాల్ సన్నద్ధమవుతున్నారు. కేజ్రీవాల్ జైలులో ఉన్న సమయంలో కాంగ్రెస్ ఆ పార్టీని చిన్న చూపు చూసింది. 1శాతం ఓటుతో పెద్దగా ఒరిగేదేమీ లేదన్న అభిప్రాయంతో ఉంది. అయితే ఇప్పుడు కేజ్రీవాల్ రంగంలోకి దిగుతుండటంతో కాంగ్రెస్ నేతలు ఒక్కసారిగా భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. హర్యానాలో ఆప్ పార్టీకి పెద్దగా ఆదరణ లేదని చెబుతున్నారు కాంగ్రెస్ సీనియర్ నేత బీరేందర్ సింగ్ చౌదరీ. అయితే ప్రజల నుంచి సానుభూతిని పొందేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ ఎంతవరకైనా వెళ్లే సాహసం



చేస్తుందని అన్నారు. కానీ ఈ మంత్రం పనిచేయదని, లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఢిల్లీలో ఇలాంటివి చాలా చేసి విఫలమైందనే విషయాన్ని గుర్తు చేస్తున్నారు. గణేష్ నిమజ్జనాల్లో ఈ ఏడాది ఇదే హైలెట్.. "మీకు రూ 15,000, మీకు 15,000" గణేష్ నిమజ్జనాల్లో ఈ ఏడాది ఇదే హైలెట్.. "మీకు రూ 15,000, మీకు 15,000" హర్యానా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ గేమ్ ప్లాన్ హర్యానా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ సానుభూతి పొందేందుకు వ్యూహాన్ని సిద్ధం చేసింది. ముందుగా అరవింద్ కేజ్రీవాల్ జైలు ఎపిసోడ్, ఆ తర్వాత ఆయన సీఎం పదవికి రాజీనామా చేయడం వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని డిసైడ్ అయ్యింది. ఇక అరవింద్ కేజ్రీవాల్ దంపతులు ప్రచారం నిర్వహించనున్నారు. వీరితో పాటు పలువురు స్టార్ క్యాంపెయినర్లు ప్రచారం సందర్భంగా ప్రతి గడపను తొక్కనున్నారు.ఇక కేజ్రీవాల్ సొంత గ్రామం హర్యానాలోని భివానీ జిల్లాలో ఉన్న సివానీ గ్రామం. తాను హర్యానా పుత్రుడని చెప్పుకునే అవకాశం ఉంది. ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ ఆమ్ ఆద్మీ పార్టీ ఇటు గ్రామీణ అటు పట్టణ ప్రాంత ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు 1.80 లక్షల మంది వాలంటీర్లను నియమించుకుంది. 2019లో హర్యానాలో పోటీ చేసిన అన్ని స్థానాల్లో ఓటమి పాలైన తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ ఆ రాష్ట్రంలో తన ఉనికిని చాటుకునే క్రమంలో వేగంగా పావులు కదిపింది. పార్టీ కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించింది.ప్రతి వార్డు పై దృష్టి కేంద్రీకరించిన పార్టీ ఓటర్లను మేనేజ్ చేసేందుకు వాలంటీర్లను నియమించింది.దీంతో కేజ్రీవాల్ పార్టీ ఒక్కింత బలపడిందనే చెప్పాలి. ఈ సారి మొత్తం 90 స్థానాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ చేస్తోంది. అటు బీజేపీకి ఇటు కాంగ్రెస్‌కు సవాల్ విసురుతోంది. %ూాఎజవతీఱంవఎవత్% ఆప్ ఎంట్రీతో కాంగ్రెస్‌కు 9 జిల్లాల్లో నష్టం ఇక ఢిల్లీలో, పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ హర్యానాపై కన్నేసింది. హర్యానాలోని 9 జిల్లాల్లో సత్తా చాటే అవకాశం ఉంది. దీంతో కాంగ్రెస్‌కు శరాఘాతంలా మారింది. ఈ 9 జిల్లాల్లో 34 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి.ఈ నియోజకవర్గాలు ఢిల్లీ పంజాబ్ సరిహద్దుల్లో ఉండటం కలిసొచ్చే అంశం.ఈ జిల్లాల్లో మెజార్టీగా సిక్కు జనాభా ఉంది.మరోవైపు బీజేపీ కూడా హర్యానాపై గట్టిగానే ఫోకస్ పెట్టింది.అయితే కేజ్రీవాల్ ప్రచారం ఎంత గట్టిగా ఉంటే అంత ఎక్కువగా బీజేపీకి కాంగ్రెస్‌కు నష్టం వాటిల్లుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఆప్‌కు మద్దతు పెరుగుతుండగా..బీజేపీపై కూడా తక్కువ స్థాయిలో వ్యతిరేకత ఉందనే అంశాన్ని గమనించాలని చెబుతున్నారు. ఇక బీజేపీ వ్యతిరేక ఓటు ఆమ్ ఆద్మీ పార్టీ వైపు మరలకుండా తమ వైపు తిప్పుకునే సవాలు కాంగ్రెస్ ముందుంది.ముఖ్యంగా పంజాబ్ ఢిల్లీ సరిహద్దులో ఉన్న నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎక్కువగా దృష్టి సారించాల్సి ఉంటుంది. ఎందుకంటే ఇక్కడ ఆమ్ ఆద్మీకి ఆదరణ ఎక్కువగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. మొత్తానికి కేజ్రీవాల్ ప్రచారంలో ఎమోషన్స్ ఎంత బాగా పండుతుందనే దానిపైనే కాంగ్రెస్ భవితవ్యం ఆధారపడి ఉంటుందని పొలిటికల్ అనలిస్టులు చెబుతున్నారు. అంతేకాదు అవి ఏ మేరకు ఓట్లుగా కన్వర్ట్ అవుతాయనేది మరో ప్రశ్నగా ఉంది.

# పొలిటిక్స్ కి తలొగ్గారు..అందుకే ఐపీఎస్ ఆఫీసర్లకు తలవొంపులు




ఐపీఎస్ అధికారి ఓ వ్యక్తిపై తప్పుడు కేసు బనాయించిన ఘటన దేశ చరిత్రలోనే చర్చనీయాంశంగా మారింది. అయితే.. ఆ కేసులో ఐపీఎస్ ఆఫీసర్‌దే తప్పని, దోషిగా తేలడంతో అతనికి 20 ఏళ్ల జైలు శిక్షను ముంబయి కోర్టు విధించింది. ఇదీ మన చట్టం, న్యాయం, ధర్మం అసలు సిసలు స్వరూపం. ఇక.. ఏపీలో ముగ్గురు పోలీసు ఉన్నతాధికారులు అక్రమార్కులుగా ప్రజాకోర్టులో నిలబడ్డారు. వీరిపై త్వరలోనే కేసులు నమోదు అవుతాయా? అరెస్టు జరుగుతుందా? అనే చర్చ ఇప్పుడు ఏపీలో హాట్ టాపిక్‌గా మారింది. వీరంతా మంచి ఆఫీసర్లే అయినా.. రాజకీయ వలలో చిక్కుకున్నారనే ఉదారత ఒకవైపు ఉంటే.. వీరి అత్యుత్సాహం తీరును ప్రజలు నిలదీస్తున్నారు. అధికార పార్టీ నాయకుడికి ఎందుకు లొంగారు? పోలీసు ప్రతిష్టను ఎందుకు దిగజార్చారు? ప్రజాసేవను విస్మరించి.. రాజకీయ నాయకులకు తొత్తులుగా మారుతారా? అనే ప్రశ్నలన్నీ సామాన్యుల నుంచి వినిపిస్తున్నాయి. సినీ నటి కాదంబరి జత్వానీ.. ఢిల్లీ పారిశ్రామిక వేత్త మధ్య జగడం మంటలు ఏపీకి చేరి.. ఇక్కడి పోలీసుల కెరీర్‌నే ధ్వంసం చేసిందనేది జనం భావన అందరిలో ఉంది. రెండు రోజులుగా ముగ్గురు ఐపీఎస్ ఆఫీసర్ల పనితీరుపై అంతులేని చర్చకు దారి తీసింది.కాదంబరి జత్వానీపై కేసు.. అరెస్టు వ్యవహారంలో ముగ్గురు ఐపీఎస్ అధికారులు అడ్డంగా దొరికిపోయారా? ఏమో జనం అడిగి ప్రశ్నలతో ఇది నిజమే అనే దౌటనుమానాలు తప్పటం లేదు. ఒక రాష్ట్రంలోని నిందితులను అదుపులోకి తీసుకోవటం, అరెస్టు చేయటం సాధారణ విషయం కాదు. కానీ ఇక్కడ ముగ్గురు ఐపీఎస్లు దారి తప్పినట్టే కనిపిస్తోంది. తమపై ఉన్నతాధికారి మౌఖిక ఆదేశాలను పాటించామని అమాయకంగా ఈ ఆఫీసర్లు సమాధానం ఇస్తున్నారు.అంటే పోలీసు వ్యవస్థలో ఇంకా హైరార్కీ నడుస్తోందా? కింది స్థాయి సిబ్బంది చట్టానికి తూట్లు పొడిచేస్తారా? ఎలాంటి లాభాపేక్షతో ఇలా లొంగిపోయారు? పరిధి దాట్వొచ్చా .. అరెస్టు చేయొచ్చా %ఔ% ఏపీ పోలీసులు సినీ నటి కాదంబరి జత్వానీని అరెస్టు చేసి ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీపట్నం పోలీసు స్టేషన్ పరిధిలోకి తీసుకురావొచ్చా. విచారించవచ్చా? అప్పటికప్పుడు కేసు నమోదు చేసి.. తక్షణమే నిందితుల కోసం గాలించవచ్చా. అంటే ఆ కేసు తీవ్రతను పరిశీలించరా? ఒక తీవ్రవాదినో.. ఉగ్రవాదినో పట్టుకోవటానికీ .. రూల్స్ పాటించే పోలీసులు.. ఓ మహిళ.. సినీ నటీని కేవలం సివిల్ కేసులో అరెస్టు చేయటానికి ఈ ఆఫీసర్లకు అంత దూకుడు ..అంత ఉత్సాహం ఎందుకు కలిగింది?నిజానికి తమ పరిధిలో లేని ఓ కరుడు గట్టిన నేరగాడిపై తమ ఇలాఖాలో కేసు నమోదు చేస్తే.. అతడిని పట్టుకునేందుకు .. సదరు నేరగాడి పరిధిలోని పోలీసుల సాయాన్ని తీసుకోవాలి. సరే కాదంబరి కేసు విషయంలో ముంబై పోలీసులు కూడా కోవర్టు ఆపరేషన్ లో సభ్యులు కావచ్చు. కానీ సీఆర్ పీసీలో పోలీసు అధికారాలు సదరు అధికార పరిధిలో మాత్రమే వర్తిస్తాయి.ఈ విషయంలో ఓ చిన్న ఉదహారణ పరిశీలిస్తే.. కర్ణాటకకు చెందిన నలుగురు పోలీసు అధికారులు పీఐటీఏ ఆరోపణలపై మన పూజమ్ అనే వ్యక్తిని కేరళలో పట్టుకున్నారు. కానీ నిందితులు ఈ పోలీసు అధికారులపై దాడి చేశారు. నిందితులపై ఐపీసీ సెక్షన్ లు 353 (డ్యూటీలో ఉన్న అధికారిని అడ్డుకోవడం), 323,325 మరియు 307 ఇతర ఆరోపణలతో అభియోగాలు మోపారు. కిడ్నాప్ చేశారన్న కోర్టు..కేరళ హైకోర్టు ఐపీసీ సెక్షన్ లు 353,307,325, 323 లఅభియోగాలను ఉపసంహరించింది.పోలీసు అధికారులకు తమ అధికార పరిధికి వెలుపల అరెస్టు చేసే అధికారం లేదని, వీళ్లను పోలీసు అధికారులుగా పరిగణించలేం, కేరళ పోలీసులు హాజరుకానందున, తమను గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేస్తున్నారని భావించే అవకాశం ఉందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఇలాంటి స్థితిలో తమ పరిధి వెలుపల పోలీసులు చట్టాన్ని అమలు చేయడానిక వారెంట్ ఉండాలి. ఈ విషయాన్ని సదరు పరిధిలోని పోలీసులకు తెలపాలి. అప్పుడే అసలు అరెస్టు చేయాలి.మన ఐపీఎస్ లు చేసిందేమిటీ? ఫ్రిబవరి 2 ఉదయం 6.30 గంటలకు ఇబ్రహీం పట్నం పోలీసు స్టేషన్ 90/204 ఎఫ్ ఐ ఆర్ ప్రకారం, కాదంబరిపై ఐపీసీ 384, 385,386,388,420, 467, 471 రెడ్ విత్ 120 (బీ) సెక్షన్ లతో కేసు నమోదు చేశారు. ఈ సెక్షన ప్రకారం నిందితురాలికి తక్షణమే బెయిల్ రాదు ..కానీ బెయిల్ లభిస్తుంది.అలాంటి కేసులో నిందితురాలిని తక్షణం అరెస్టు చేయటానికి విజయవాడ డీసీపీ టీమ్ 7.30 గంటలకు ముంబైకి విమానం ఎక్కింది. విమానం టిక్కెట్లు కూడా సొంత జేబులోవేనట, ఇందులోనూ మర్మముంది. ఒక రోజు ముందే ఒక సీఐ, ఎస్ఐ సహా డీసీపీకి విమానం టిక్కెట్లు ఎలా బుక్ చేశారు. కేసు నమోదు కు ముందే పక్కా ప్లాన్ చేశారని ఉన్నతాధికారులకు ఓ క్లారిటీ వచ్చింది.డీజీపీ ఆదేశాలతోనే జరిగిందా..సెర్చ్ వారెంట్ లేకుండా.. కోర్టు అనుమతి లేకుండా ఇంత దైర్యం వీళ్లకు ఎలా వచ్చింది. ఇంటర్ స్టేట్ వ్యవహారం కాబట్టి సీపీ ఈ విషయాన్ని డీజీపీకి చేరవేయాలి. అక్కడ నుంచే ప్రాసెస్ మొదలవుతుంది. హోం శాఖ చీఫ్ సెక్రటరీకి లేఖ వెళ్లాలి. ఆయన అనుమతి డీజీపీకి చేరాలి. డీజీపీ ఈ లేఖను ఐజీకి.. ఐజీ నుంచి డీఐజీకి.. అక్కడ నుంచి సీపీకి రావాలి. అనంతరం పోలీసుల సెర్చ్ కు పాస్ పోర్ట్ రెడీ చేయాలి. రానుబోను ఖర్చులకు ఈ పాస్ పోర్టు వినియోగించాలి.ఇదేం ఖర్మమో.. మన విశాల్ గున్నీ అత్యుత్సాహంతో కనీసం మహిళ పోలీసులు లేకుండానే తుపాకీ జేబులో సర్దేశారట. విమానం ఎక్కారట? కాదంబరిని వీటిపిఎస్ గెస్ట్ హౌస్ కు తరలించారు.

# మోడీతో తప్పకుండా భేటీ అవుతా

వాషింగ్టన్,తాను దేశాధ్యక్షుడిగా ఉన్న హయాంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న సంబంధాలు మరింత పటిష్టమయ్యాయని మాజీ అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. మరీ ముఖ్యంగా రక్షణ, వ్యూహాత్మక సహకార రంగాల్లో చోటు చేసుకున్న పురోగతిని ట్రంప్ ఈ సందర్భంగా వివరించారు.ఆ క్రమంలో చైనా ప్రభావాన్ని తగ్గించేందుకు తాము చేసిన ప్రయత్నాలను సైతం వివరించారు. వివిధ సందర్భాల్లో వాణిజ్య వివాదాలు నెలకొన్నప్పటకీ.. క్వాడ్ తరహా కార్యక్రమాల ద్వారా లోతైన భద్రతా సహకారాన్ని పెంపొందించడంలో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం పటిష్టంగా ఉందని ట్రంప్ వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో యూఎస్ పర్యటనకు రానున్న భారత్ ప్రధాని నరేంద్ర మోదీతో భేటి కానున్నట్లు రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి, ఆ దేశ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. మిచిగాన్‌లోని ఫ్లింట్ నగరంలో భారత్–అమెరికా సంబంధాలపై మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ ఒక అద్భుతమని ఆయన అభివర్ణించారు. వచ్చే వారం యూఎస్ వస్తున్న ఆయన తనను కలుస్తారని తెలిపారు. అయితే ప్రధాని మోదీతో తాను ఎక్కడ భేటీ అయ్యేది మాత్రం ట్రంప్ వివరించ లేదు. 2017 నుంచి 2021 మధ్య తాను అమెరికా అధ్యక్షుడిగా ఉన్నానని.. ఆ సమయంలో భారత్, అమెరికా సంబంధాలను డోనాల్డ్ ట్రంప్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అలాగే యూఎస్‌లోని హ్యూస్టన్‌లో భారత ప్రధాని 'హౌడీ మోడీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తే.. గుజరాత్‌లో 'నమస్తే ట్రంప్' కార్యక్రమాలను నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. మరోవైపు డెమోక్రటిక్ పార్టీ నాయకుడు, అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్‌తోపాటు అదే పార్టీకి చెందిన బరాక్ ఒబామాతో సైతం ప్రధాని మోదీ సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారు. గతేడాది అమెరికా పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీకి అమెరికా అధ్యక్ష భవనం ఘన స్వాగతం పలికిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 21 నుంచి 23 వరకు భారత ప్రధాని అమెరికాలో పర్యటించనున్నారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పర్యటనలో భాగంగా డెలావేర్‌లో జరగనున్న క్వాడ్ సదస్సుకు ప్రధాని మోదీ హాజరుకానున్నారు. ఆ మరునాడు లాంగ్ ఐలాండ్‌లో నిర్వహించే మోదీ, యూఎస్ ప్రొగ్రెస్ టుగెదర్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు భారీగా ప్రవాసీ భారతీయులు దరఖాస్తు చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ యూఎస్ పర్యటనలో భాగంగా పలు కంపెనీల సీఈవోలతో ప్రధాని భేటీ కానున్నారు. అలాగే ఐక్యరాజ్య సమితిలో సైతం ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. ఈ ఏడాది నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. రిపబ్లిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికల బరిలో నిలిచారు. అయితే ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ట్రంప్‌పై ఇప్పటి వరకు రెండు సార్లు హత్యాయత్నం జరిగింది. వాటి నుంచి ఆయన తృటిలో తప్పించుకున్న సంగతి తెలిసిందే. డొనాల్డ్ ట్రంప్ పై మరోసారి హత్యాయత్నం జరగడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన తర్వాత.. ఆయన తొలిసారి ప్రచారం నిమిత్తం బయటకు వచ్చారు. ప్రచారంలో పాల్గొన్న ట్రంప్.. అధ్యక్ష పదవికి పోటీ చేయడంపై కీలక వ్యాఖ్యలు చేశారు.వేలాది మంది మద్దతుదారులతో కలిసి ఈవెంట్‌ను నిర్వహించడం గొప్ప అనుభవం. కానీ, కార్ రేసింగ్, బుల్‌రైడ్‌లో పాల్గొనడం ఎంత ప్రమాదకరమో... అదే మాదిరిగా అధ్యక్ష రేసులోకి దిగడం కూడా అంతే ప్రమాదకరం. అధ్యక్షుడు అవుతారని అనుకున్నవారిపైనే ఇలాంటి దాడులు జరుగుతున్నాయని మించిగాన్‌లో ఏర్పాటు చేసిన ప్రచారంలో పాల్గొన్న ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా.. ఇటీవల ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లోని తన గోల్ఫ్ కోర్టులో ట్రంప్ ఆడుతుండగా.. ఆయన సమీపంలో దుండగుడు భారీ రైఫిల్‌తో సంచరించడం సంచలనం సృష్టించింది. ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం జరిగిందంటూ సీక్రెట్ సర్వీస్ అధికారులు ప్రకటించారు. అయితే.. ఈ ఘటనలో ట్రంప్‌కు ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ట్రంప్‌పై జరిగిన ఈ హత్యాయత్న ఘటనపై డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్ స్పందించిన సంగతి తెలిసిందే. ఆయన క్షేమంగా ఉన్నట్లు సమాచారం అందిందని.. అమెరికాలో హింసకు తావులేదని పేర్కొన్నారు. అంతేకాకుండా.. ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. అధ్యక్షుడు జో బైడెన్ కూడా స్పందించారు. ట్రంప్‌పై కాల్పులకు యత్నించిన నిందితుడు ర్యాన్ వెస్లీ రౌత్‌ను సీక్రెట్ సర్వీస్ సిబ్బంది అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే..గత జులైలో రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి అయిన ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్ పట్టణంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తుండగా థామస్ మాథ్యూ క్రూక్స్ అనే యువకుడు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. నాడు ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకువెళ్లింది. వెంట్రుకవాసిలో ఆయన మృత్యువును తప్పించుకున్నారు. ఇటీవల జరిగిన కాల్పుల నుంచి తప్పించుకున్న ట్రంప్.. తాజాగా ప్రచారంతో దూసుకుపోతున్నారు.

## విజన్ డాక్యుమెంట్ ఉండాలి

అమరావతి,రాష్ట్రానికి రూ.10లక్షల కోట్ల అప్పు.. రూ.లక్ష కోట్ల పెండింగ్ బిల్లులు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... గత ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేసింది, కేంద్రం నిధులను పక్కదారి పట్టించిందని విమర్శించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు నియోజకవర్గాల వారీగా విజన్ డాక్యుమెంట్లు రూపొందించుకోవాలని దిశానిర్దేశం చేశారు. ధికారంలోకి వచ్చినప్పుడు ఖజానాలో ఎక్కడా డబ్బులు లేవు. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి. అయినా ధైర్యంతో ముందు కెళ్తున్నాం. వచ్చే ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన దిశగా పనిచేస్తున్నాం. కేంద్ర సహకారం లేకపోతే రాష్ట్రం అభివృద్ధి చెందదు. కేంద్ర సహాయం వెంటిలేటర్‌పై ఉన్న వ్యక్తికి ఆక్సిజన్ లాంటిది. మూడు పార్టీల సమష్టి కృషితోనే ఇంతటి ఘన విజయం సాధించాం. నా జీవితంలో ఎన్నడూ చూడని విజయమిది. 151 సీట్లు ఉన్నాయని విర్రవీగిన వారు.. 11 సీట్లకే పరిమితమయ్యారు అదే ప్రజాస్వామ్యం అని చంద్రబాబు అన్నారు. సీఎం చంద్రబాబు దార్శనికుడు.. అను నిత్యం తనను ఆశ్చర్యపరుస్తూనే ఉంటారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు.వందరోజుల్లో చాలా హామీలు నెరవేర్చాం. పింఛన్ పెంచేందుకు ఖజానాలో డబ్బులు లేవు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పింఛన్లు పెంచాం. సంక్షేమంలో తిరుగులేని చరిత్ర సృష్టించాం. గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు సరైన సమయానికి వచ్చేవి కావు. నిర్జీవమవుతున్న పంచాయతీలకు సీఎం రూ.1,452 కోట్లు ఇచ్చారు. వైకాపా సర్పంచ్‌లు ఉన్న పంచాయతీలకు కూడా నిధులు ఇస్తాం. అన్న క్యాంటీన్ల వల్ల పేదలు, కార్మికులకు లాభం జరుగుతుంది. గత ప్రభుత్వానికి అన్న క్యాంటీన్లను ఎలా మూసివేయాలని పించింది? ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేసి పేదల భూములను రక్షించిన సీఎంకు కృతజ్ఞతలు. చంద్రబాబు ఓపిక నన్ను ఆశ్చర్యపరుస్తుంది. పాతికేళ్ల యువకుడు కూడా చంద్రబాబులా కష్టపడలేరు. సీఎం బురదలో దిగి నడుస్తుంటే.. వైకాపా విమర్శలు చేస్తుంది. ఆయన చేసే మంచి పనులను గుర్తించి అండగా ఉంటాం అని పవన్ కల్యాణ్ అన్నారు. సీఎం చంద్రబాబుపైఅక్రమ కేసులు పెట్టి జైల్లో ఉంచినప్పుడు షూటింగ్‌లకు వెళ్లలేదని పవన్ కల్యాణ్ తెలిపారు.

## డ్రగ్స్ దందాలో పట్టుబడ్డ ఇంజనీరింగ్ విద్యార్థులు

హైదరాబాద్,ఉద్యోగాలు సంపాదించి సెటిల్ అవ్వాల్సిన ఇంజనీరింగ్ విద్యార్థులు జైలు ఊచలు లెక్కిస్తున్నారు. ఈజీ మనీ కోసం చెడు మార్గాన్ని ఎంచుకున్నారు. చివరకు డబ్బు సంపాదించకపోగా పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యారు. నగరంలోని మాదాపూర్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈజీ మనీ కోసం భవిష్యత్తును పణంగా పెట్టి డ్రగ్స్ అమ్మకాలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులు ఎక్సైజ్ డీటీఎఫ్ పోలీసులు పట్టుబడ్డారు. జూబ్లీహిల్స్ మాదాపూర్ రోడ్ నెంబర్ 37లో ముగ్గురు ఇంజనీరింగ్ చదువుతున్న యువకులు 30 ఎల్ఎస్‌డీ బ్లాట్స్ డ్రగ్స్‌ను అమ్మకాలకు ప్రయత్నిస్తుండగా ఎక్సైజ్ డీటీఎఫ్ సీఐ శిరీష టీం సభ్యులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి ఒక బైక్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు.

## తిరుమల లడ్డూపై నాసిరకం నెయ్యి నిజమే

అమరావతి,తిరుమల లడ్డూపై ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినవన్నీ నిజాలే అని టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు ఓవీ రమణ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విదేశాల నుంచి బట్టర్ ఆయిల్ దిగుమతి చేసుకుని శ్రీవారి లడ్డూ తయారీకి వినియోగించారన్నారు. ఒక మాజీ అధికారి పుణ్యమే లడ్డూలలో నాసి రకం నెయ్యి వాడడానికి కారణమని మండిపడ్డారు. నిజాలు మాట్లాడిన చంద్రబాబుపై టీటీడీ మాజీ ఛైర్మన్లు భూమన కరుణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డిల విమర్శలు సరికాదన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి విలువల్లేని వ్యక్తి అని మండిపడ్డారు. టీటీడీని భ్రష్టు పట్టించింది కరుణాకర్ రెడ్డి, వై వి సుబ్బారెడ్డిలే అని వ్యాఖ్యలు చేశారు.తిరుమలలో కోట్లాది రూపాయలతో ల్యాబ్‌లు ఉన్నా, వీళ్ల గుట్టు బయటపడ కూడదనే గత ప్రభుత్వంలో టెక్నీషియన్లను కావాలనే నియమించలేదన్నారు. దేశంలో కర్నాటక, పంజాబ్ రాష్ట్రాల్లో మాత్రమే ఆవు నెయ్యి అందుబాటులో ఉందన్నారు. వైసీపీ హయాంలో నెయ్యి సరఫరాలో అనుభవం లేని ఇతర రాష్ట్రాల్లోని ట్రేడర్ల నుంచి నెయ్యి కొనుగోలు చేయడం కమిషన్ల కోసమే అని ఆరోపించారు. దేశంలోనే సమర్థవంతమైన సీఎం చంద్రబాబు ఒక్కరే అని అన్నారు. అనుభవం ఉన్న నాయకుడు కాబట్టే వరదల నుంచి బాధితులకు వెంటనే ఉపశమనంకలిగేలా చేశారన్నారు. చంద్రబాబుపై ఉన్న నమ్మకంతోనే వరద బాధితులకు అనేకమంది దాతలు విరాళాలు ఇచ్చారన్నారు. గోలీసోడాలమ్ముకున్న అనిల్ కుమార్ యాదవ్ లాంటి వారు కూడా సీఎంను విమర్శించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. ఇరిగేషన్ శాఖ గురించే తెలియదన్న అంబటి రాంబాబు వరదలపై మాట్లాడడం విడ్డూరంగా ఉందంటూ ఓవీ రమణ వ్యాఖ్యలు చేశారు. తిరుమల లడ్డూపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో తిరుమల పవిత్రతను భ్రష్టుపట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డూ ప్రసాదం నుంచి నిత్యాన్న ప్రసాదం వరకు అన్నింటినీ సర్వనాశనం చేశారని తెలిపారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యి ఉపయోగించి తయారు చేయాల్సిన శ్రీవారి లడ్డూ ప్రసాదాల్లో జంతువుల కొవ్వును కలిపారని చెప్పారు.లడ్డూ ప్రసాదం తయారీకి నెయ్యికి బదులు జంతువుల కొవ్వు వాడారు. ఈ రోజు స్వచ్ఛమైన నెయ్యి తెమ్మన్నాం. ప్రక్షాళన చేయమని చెప్పాం. ఇప్పుడు నాణ్యత పెరిగింది. ఇంకా నాణ్యత పెంచుతాం. వేంకటేశ్వరస్వామి మనరాష్ట్రంలో ఉండడం మనందరి అదృష్టం. ఆయన కోసం ప్రపంచం మొత్తం మన దగ్గరకి వస్తోంది. అలాంటప్పుడు తిరుమల పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చంద్రబాబు అన్నారు.

## బాలినేని బాటలో మరికొందరు

అమరావతి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే ఎంతో మంది ముఖ్య నేతలు వైసీపీని వీడగా.. ఇప్పటికీ ఆ పరంపర కొనసాగుతోంది. బుధవారమే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి వైసీపీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ఇప్పుడు మరో ముఖ్యనేత నేత జగన్‌కు గుడ్‌బై చెప్పేందుకు సిద్ధమయ్యారు. జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను వైసీపీకి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారని ప్రచారం. ఆయన అనుచరులు ఈ విషయాన్ని చెబుతున్నారు. శుక్రవారం నాడు తన రాజీనామా అంశాన్ని బహిరంగంగా ప్రకటిస్తారని జోరుగా చర్చించుకుంటున్నారు. ఇదే విషయమై.. నియోజకవర్గ కార్యకర్తలతో ఉదయభాను భేటీ అవనున్నారు. వైసీపీని వీడనున్న ఉదయభాను.. జనసేనలో చేరుతారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే జనసేన అధిష్టానంలో ఉదయభాను చర్చలు జరిపారట. జనసేనాని సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సెప్టెంబర్ 22వ తేదీన ఉదయభాను జనసేన కండువా కప్పుకోనున్నట్లు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే ఉదయభాను.. రెండుసార్లు ప్రభుత్వ విప్‌గా పని చేశారు. బుధవారం నాడు వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. పార్టీలో కోటరీ రాజ్యం నడుస్తోందని.. తనను నిర్లక్ష్యం చేశారని బాలినేని ఆరోపించారు. ఇదొక్కటే కాకుండా తాను పార్టీ వీడటానికి అనేక కారణాలు ఉన్నాయని బాలినేని చెప్పుకొచ్చారు. మరోవైపు.. తాను జనసేన అధినేత పవన్‌తో గురువారం భేటీ అవుతానని.. ఆ తరువాత తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానని చెప్పారు. పవన్‌తో భేటీ తరువాత ఆయన జనసేనలో చేరుతారా? మరేం ప్రకటన చేస్తారో అనే ఉత్కంఠ ఏపీ రాజకీయ వర్గాల్లో నెలకొంది. అంతేకాదు.. ప్రెస్‌మీట్‌పెట్టి వైసీపీకి సంబంధించి మరికొన్ని అంశాలను వెల్లడిస్తానని ప్రకటించారు. మరి ఆయన ఏం చెబుతారు? జగన్‌పై ఎలాంటి ఆరోపణలు చేస్తారోననే ఉత్సుకత అందరిలోనూ ఉంది.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

హైదరాబాద్,కొడంగల్, మధిర నియోజకవర్గం, లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను వచ్చే నెలాఖరులోగా ప్రారంభించాలని అధికారులను సిఎస్ శాంతికుమారి ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పర్యవేక్షణ కోసం ఏర్పాటైన మేనేజ్‌మెంట్ కమిటీ మొదటి సమావేశం జరిగింది. సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కొడంగల్, మధిర నియోజకవర్గం, లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను వచ్చే నెలాఖరులోగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పరిపాలనా అనుమతుల కోసం ప్రతిపాదనలు సమర్పించేందుకు అనుసరించాల్సిన విధానాలు, ప్రతిపాదనల ప్రక్రియకు నోడల్ విభాగం ఖరారుపై చర్చించారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ, రెసిడెన్షియల్ పాఠశాలలకు భూములు కేటాయించడంపై సమావేశంలో చర్చించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిని పర్యవేక్షించేందుకు

# కశ్మీర్ ఎన్నికలు.. కమలానికి అగ్నిపరీక్ష.



జమ్ము కశ్మీర్ : ఏడున్నర దశాబ్దాలుగా ఉగ్రభూతం కారణంగా అశాంతికి, అంతులేని హింస, రక్తపాతాలకు చిరునామాగా మారిన జమ్మూ కాశ్మీర్‌లో పదేళ్ల తర్వాత బుధవారం అసెంబ్లీ ఎన్నికలు ప్రారంభమయ్యాయి. తొలిదశలోని 24 సీట్లలో కశ్మీర్లో 16, జమ్మూలో 8 సీట్లకు పోలింగ్ ముగిసింది. ఈ దశలో మొత్తం 219 మంది అభ్యర్థులు బరిలో నిలవగా, 23.27 లక్షల ఓటర్ల కోసం 3,276 పోలింగ్ కేంద్రాలను ఈసీ ఏర్పాటు చేసింది. బుధవారం ఓటేసేవారిలో 1.23 లక్షల మంది తొలిసారి ఓటుహక్కును నమోదుచేసుకున్న వారే కావటం విశేషం. బుధవారం సాయంత్రం ఓటింగ్ ముగిసే సమయానికి%ొ%. శాతం పోలింగ్ నమోదైనట్లు ఈసీ వెల్లడించింది. ఎన్నికల్ని బహిష్కరించాలనే వేర్పాటువాద శక్తుల ప్రచారాలు, పోలింగ్ ప్రక్రియను భగ్నం చేయడమే లక్ష్యంగా ముష్కరులు చేసే దాడులు, అంతులేని రిగ్గింగ్ లాంటివేమీ లేకుండా ఈసారి అక్కడి తొలిదశ పోలింగ్ ముగిసింది. మరాజ్ రీజియన్‌లోని అనంత్‌నాగ్, పుల్వామా, కుల్గాం, షోపియాన్ జిల్లాలు, చీనాబ్ లోయలోని దోడా, కిష్టావర్, రాంబన్ జిల్లాల్లో జరిగిన ఈ తొలిదశ పోలింగ్‌లో పార్టీల కంటే.. స్థానిక సమీకరణాలు, సమస్యలు, ఆ ప్రాంత చారిత్రక నేపథ్యాల ఆధారంగానే పోలింగ్ సాగే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తొలిదశలో బీజేపీ, నేషనల్ కాన్ఫరెన్స్ %-% కాంగ్రెస్ కూటమి, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పీడీపీ) మధ్య త్రిముఖ పోరు జరిగిందని పోలింగ్ సరళిని బట్టి అర్థమవుతోంది. తొలిదశలో తమ అదృష్టాన్ని పరీక్షించుకున్న వారిలో సీపీఎం నేత మహ్మద్ యూసుఫ్ తరిగామి, AICC ప్రధాన కార్యదర్శి గులాం అహ్మద్ మీర్, నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన సకీనా ఇటూ, పీడీపీకి చెందిన సర్తాజ్ మద్నీ, అబ్దుల్ రెహ్మాన్ తదితర నేతలున్నారు.జమ్మూకశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలుండగా, వీటిలో జమ్మూలో 43 సీట్లు, కశ్మీర్ లోయలో 47 సీట్లున్నాయి. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ కూటమిగా ఏర్పడి బరిలో దిగాయి. నేషనల్ కాన్ఫరెన్స్ 51 సీట్లలో, కాంగ్రెస్ 32, సీపీఎం, పాంథర్స్ పార్టీలు చెరోచోటా పోటీ చేస్తుండగా, మిగతా 5 చోట్ల ఎన్‌సీ, కాంగ్రెస్ స్నేహపూర్వక పోటీకి దిగుతుండటం విశేషం. మరోవైపు బీజేపీ, పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీలు ఒంటరి పోరుకు సిద్ధమయ్యాయి. మొత్తం 90 సీట్లలో బీజేపీ ఈసారి 62 సీట్లలో(జమ్మూలోని 43, లోయలోని 19 సీట్లలో)నే పోటీ చేస్తోండగా, మిగిలిన 27 సీట్లలో స్థానిక అభ్యర్థులకు పరోక్ష మద్దతునిచ్చే వ్యూహాన్ని అవలంబిస్తోంది. గత కొన్నేళ్లుగా జమ్మూ కశ్మీర్‌లో గతంలో కంటే ఉద్రిక్తతలు గణనీయంగా తగ్గటంతో 2020లో జరిగిన జిల్లా అభివృద్ధి మండళ్ల ఎన్నికలలో ప్రజలు ఉత్సాహంగా ఓటేశారు. అలాగే, 2024 మే నెలలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇక్కడ ఊహించని రీతిలో 58 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికలలో బీజేపీ 24.36 శాతం, నేషనల్ కాన్ఫరెన్స్ 22.3 శాతం, కాంగ్రెస్ 19.38 శాతం, పీడీపీ 8.48 శాతం ఓట్లు సాధించాయి. సీట్ల పరంగా బీజేపీ, నేషనల్ కాన్ఫరెన్స్‌లకు చెరో రెండు, ఉపా చట్టం కింద అరెస్టయిన పాత్రికేయుడు ఇంజనీర్ రషీద్ జైల్లో వుంటూ బారాముల్లా స్థానం నుంచి ఇండిపెండెంట్‌గా గెలిచారు. కాగా, ఈసారి కూడా పోలింగ్ శాతం పెరిగే అవకాశముందని పార్టీలు అంచనాలు వేసుకుంటున్నాయి.కశ్మీర్ రాష్ట్రంగా ఉండగా, చివరిసారిగా 2014 నవంబరు, డిసెంబరు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో 65.52 శాతం పోలింగ్ నమోదైంది. ఉగ్రవాదుల బెదిరింపులు, వేర్పాటువాదుల బహిష్కరణ పిలుపును పక్కనబెట్టి ఓటర్లు అప్పట్లో పోలింగ్ కేంద్రాల ముందు క్యూ కట్టారు. ఆ ఎన్నికల ఫలితాల తర్వాత పీడీపీ 28 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించగా, 25 సీట్లతో బీజేపీ రెండవ స్థానాన్ని పొందింది. నేషనల్ కాన్ఫరెన్స్ 15, కాంగ్రెస్ 12, స్థానిక పార్టీలు, ఇండిపెండెంట్లు కలిపి 7 సీట్లు దక్కించుకున్నారు. ఈ ఎన్నికల్లో ఎవరికీ స్పష్టమైన మెజారిటీ రాకపోవటంతో మూడు నెలల పాటు గవర్నర్ పాలన సాగింది. తర్వాత ఊహించని రీతిలో పీడీపీ – బీజేపీ పార్టీలు సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా, 2018లో అంతర్గత విభేదాలతో మూడేళ్లు కూడా సాగకుండానే కుప్పకూలింది. ఈ క్రమంలోనే 2019లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దుచేయటమే గాక, జమ్మూ కశ్మీర్‌కున్న రాష్ట్రహోదాను తొలగించి కేంద్రపాలిత ప్రాంతంగా మార్చింది. నాటి నుంచి పాలన అంతా లెఫ్టినెంట్ గవర్నర్ కిందనే సాగుతూ వచ్చింది. ఇదిలా ఉండగా, 2024 సెప్టెంబర్ 30 నాటికి జమ్మూ కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఇందుకు అనుగుణంగా నిర్వహించడానికి కేంద్ర ఎన్నికల సంఘం అడుగులు వేసింది. కానీ, కొన్ని అనివార్య కారణాల వల్ల కొంత ఆలస్యమైంది.ఆయా పార్టీల పట్ల ప్రజల అభిప్రాయాన్ని గమనిస్తే.. రాష్ట్రాన్ని సుదీర్ఘకాలం ఏలిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఆర్టికల్ 370 రద్దును ఆపలేకపోయిందనే అసంతృప్తి లోయలో బాగా ఉంది. అయితే, అక్కడ ఆ పార్టీకి మరో బలమైన ప్రత్యామ్నాయం లేకపోవడంతో ప్రజలు అయిష్టంగానైనా దానినే సమర్థించాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో నేషనల్ కాన్ఫరెన్స్- కాంగ్రెస్ కూటమికి కశ్మీర్ లోయలో మెజారిటీ సీట్లు దక్కుతాయనే అంచనా ఉంది. ఇటు జమ్మూలోని 43 సీట్లలో 37 సీట్లలో బీజేపీ సత్తాచాటే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బీజేపీ రద్దుచేసిన ఆర్టికల్ 370ను పునరుద్ధరించి, ప్రత్యేక ప్రతిపత్తితో కూడిన రాష్ట్రహోదా కల్పిస్తామని కాంగ్రెస్ ఓటర్లకు హామీ ఇస్తుండగా, కమలనాథులు మాత్రం ఆర్టికల్ 370 రద్దు ముగిసిన అధ్యాయమని, దానిని ఎట్టిపరిస్థితుల్లో పునరుద్ధరించేది లేదని తెగేసి చెబుతున్నారు. ఆ ఆర్టికల్ మూలంగానే ఇక్కడి యువత ఉగ్రవాదం వైపు మళ్లారని చెబుతూనే, కశ్మీర్‌ను వదిలి వెళ్లిన పండిట్లకు పునరావాసం కల్పిస్తామని చెబుతున్నారు. ఇక్కడి మూడవ ప్రధాన రాజకీయ శక్తిగా ఉన్న పీడీపీ, గతంలో బీజేపీతో పొత్తు పెట్టుకోవటంతో అది ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోయింది. దీంతో ఆ పార్టీ దక్షిణ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్, కుల్గాం, పుల్వామా, షోపియన్ జిల్లాల్లోని 18 సీట్లకే పరిమితం కానుంది. ఇక్కడ పీడీపీ– ఎన్సీల మధ్య హోరాహోరీ పోరు సాగనుంది. గతంలో జరిగిన మూడు లోక్‌సభ ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ఒక్క సీటూ గెలవలేకపోయినా, క్షేత్రస్థాయిలో ఆ పార్టీకి బలమైన నిర్మాణం ఉంది. రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర శ్రీనగర్‌లో ముగించడంతో, అది అక్కడ పార్టీ పట్ల ప్రజల్లో సానుకూలతకు దారితీసింది. పైగా, నిరుద్యోగం పెరిగిపోడంతో జమ్మూలోని యువత కాంగ్రెస్ వైపు చూస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర హోదా పునరుద్దరణపై కాంగ్రెస్ గట్టిగా మాట్లాడటమూ ఆ పార్టీకి కలిసివచ్చే మరో సానుకూల అంశం కానుంది. ఇక మాజీ సీఎం గులాం నబీ ఆజాద్ స్థాపించిన డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ (డీపీఏపీ) తన అభ్యర్థులను బరిలో దించినా.. దాని ప్రభావం లేదనే చెప్పాలి.జమ్మూ కశ్మీర్లో ఏ మూలకు వెళ్లి.. ఎన్నికలపై ఎవరిని కదిలించినా నిరుద్యోగంతో పాటు అవినీతి పెరిగిందని, పరిపాలనతో పాటు వ్యాపారాల్లో కూడా స్థానికేతరుల జోక్యం తట్టుకోలేకపోతున్నామని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇంతకుముందు జమ్మూ కశ్మీర్ను పాలించిన ఎన్సీ, కాంగ్రెస్, పీడీపీ, బీజేపీలు ఈ సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయని ప్రజలు ఏకాభిప్రాయంగా చెబుతున్నారు. దీంతో ఈ పార్టీలకు ప్రత్యామ్నాయంగా వచ్చే చిన్న పార్టీలకు ఈసారి ఆదరణ దక్కే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అయితే, గతంలో బీజేపీతో పీడీపీ చేతులు కలిపినట్లుగా ఈ పార్టీలు వ్యవహరించకుండా ప్రాంతీయ ఆకాంక్షలకు పెద్దపీట వేయాలని లోయలోని యువత కోరుకుంటోంది. అదే సమయంలో కేంద్రం పెత్తనం లేని, స్వపరిపాలనకు పెద్దపీట వేసే ప్రభుత్వం వస్తేనే తిరిగి తమ జీవితాల్లో వెలుగులు వస్తాయని కశ్మీర్ ప్రజలు భావిస్తున్నారు. గత పదేళ్లలో ఈ ప్రాంతంలో అనేక మార్పులు తీసుకొచ్చిన పార్టీకి బీజేపీకి ఈ ఎన్నికలు అగ్నిపరీక్షగా నిలుస్తుండగా, ఎన్సీపీ అండతో ఇక్కడ అధికారాన్ని చేజిక్కించుకుని సత్తా చాటాలని కాంగ్రెస్ తహతహలాడుతోంది. సెప్టెంబరు 25, అక్టోబరు 1 నాటి రెండవ, మూడవ దశ పోలింగ్ పూర్తయ్యే నాటికి మొత్తంగా కశ్మీరీయుల అభిప్రాయంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఎంపాక్స్... వ్యాక్సిన్ అసమానతలు




ఆఫ్రికా ఖండంలోని డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, దాని ఇరుగు పొరుగు దేశాలైన బురుండి, కెన్యా, రువాండా, ఉగాండా తదితర దేశాలలో మంకీ పాక్స్ వ్యాధి విజృంభించడంతో ఆగస్టు 14న అంతర్జాతీయంగా అన్ని దేశాలకు ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఓ) జారీ చేసింది. దీనినే డబ్ల్యు.హెచ్.ఓ ఎంపాక్స్‌గా పిలుస్తోంది. వైరస్ ద్వారా వ్యాపించే ఎంపాక్స్ వ్యాధి మధ్య ఆఫ్రికా, పశ్చిమ ఆఫ్రికా దేశాలను కొన్ని దశాబ్దాలుగా వణికిస్తూనే వుంది. దీన్ని ఆఫ్రికా దేశాలే కాక ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా, సమన్వయంతో ఎదుర్కోవాల్సి ఉంటుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలియచేసింది. భారత దేశంలో కూడా 2022 జులైలో 30 కేసులు కనిపించడంతో పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీని విధించారు. అయితే 2023 ఏప్రిల్ కల్లా తగ్గుముఖం పట్టడంతో మే లో అత్యవసర పరిస్థితిని ఉపసంహరించారు. 2022లో ఈ వ్యాధి 116 దేశాలకు విస్తరించి 99,176 కేసులు నమోదు కాగా 208 మంది మరణించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు అమెరికాలో వెయ్యికి పైగా కేసులు నమోదవగామన దేశంలో మూడు కేసులు మాత్రమే నమోదైనట్లు తెలుస్తోంది.

### ఎంపాక్స్ అంటే

ఈ వ్యాధి కోతుల ద్వారా వ్యాప్తి చెందుతుందని భావించడం వలన దీనిని మొదట మంకీ పాక్స్ అని పిలిచారు. అయితే వ్యాధి వ్యాప్తికి కోతులు వాహకాలుగా పని చేయడం లేదని, ఇది ఆఫ్రికన్ ఎలుకలు, ఉడతల వంటి జంతువుల ద్వారా సోకుతుందని గుర్తించిన కారణంగా డబ్ల్యు.హెచ్.ఓ దీనిని ఎంపాక్స్‌గా పేరు మార్చింది. స్వలింగ సంపర్కుల్లో ఈ వ్యాధి వేగంగా విస్తరిస్తోందని గుర్తించారు. రెండు నుండి నాలుగు వారాల పాటు తీవ్రమైన జ్వరం, వంటి నిండా దద్దుర్లు, లింఫ్ గ్రంథులు వాచి విపరీతమైన బాధ వంటి లక్షణాలు రోగుల్లో నమోదయ్యాయి. రోగం ముదిరితే దీంతోపాటుగా చాలా రకాల చర్మ సంబంధిత వ్యాధులు, మెదడువాపు వ్యాధి, కళ్ళల్లో పుళ్ళు ఏర్పడటం, రక్తంలో ఇన్ఫెక్షన్ సోకడం వంటి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడతాయి. వ్యాధి సోకిన వారిలో 3-6 శాతం మంది మరణాల బారిన పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలియచేసింది. ఇరవయ్యవ శతాబ్దంలో 30 కోట్ల మంది మరణానికి కారణమైన మసూచి వైరస్‌కి, ఎంపాక్స్ వైరస్‌కి దగ్గర సంబంధం, పోలిక ఉన్నాయి. కానీ, ఇది డి.ఎన్.ఏ రకానికి చెందినది కావడం వలన%ొ%ఆర్.ఎన్.ఏ వైరస్ రకానికి చెందిన కోవిడ్19 మహమ్మారిలా విజృంభించే అవకాశం తక్కువ. అయినప్పటికీ ఒక మనిషి నుండి మరొక మనిషికి సంక్రమించే రేటు తక్కువగా ఏమీ లేదు. ఒకరి నుండి 2.4 మందికి వ్యాధి సోకే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

### వ్యాక్సిన్లు (టీకాలు)

మసూచికి వాడే టీకా 85 శాతం సామర్థ్యంతో కొన్ని ఎంపాక్స్ వైరస్ రకాలకు కూడా పని చేస్తుందని తేలింది. అలాగే మసూచికి వాడే టికోవిరిమాట్ అనే మరో రకం టీకా ఎంపాక్స్ చికిత్సలో ఉపయోగపడుతుందని 'యూరోపియన్ మెడిసిన్స్ ఏజన్సీ' తెలిపింది. వ్యాధి విజృంభించిన పరిస్థితుల్లో పైన ఉదహరించిన వ్యాక్సిన్లు పరిమితమైన ఫలితాలనే ఇస్తున్నాయని అనుభవాలు చెబుతున్నాయి. ఎం.వి.ఎ-బి.ఎన్, ఎల్.సి 16, ఎ.సి.ఎ.ఎమ్ 2000, రష్యా వారి ఆర్థో ఫాక్స్ వాక్ వంటి పలు రకాల వ్యాక్సిన్లు ఎంపాక్స్‌ను నివారించగలవని డబ్ల్యు.హెచ్.ఓ సిఫారసు చేస్తోంది. ఈ టీకాలను 18 సంవత్సరాలకు పైబడిన వారు 28 రోజుల వ్యవధిలో రెండు మోతాదులు తీసుకోవాలి. 2024 జూన్‌లో వెలువడిన ఒక అధ్యయనం ప్రకారం ఎం.వి.ఎ-బి.ఎన్ మొదటి డోస్ 76 శాతం సామర్థ్యం చూపగా రెండో డోస్‌తో అది 81 శాతానికి పెరిగింది. అంతేకాక రోగ నిరోధక శక్తిని కూడా గణనీయంగా పెంచుతోందని తెలుస్తోంది. అలాగే ఎల్.సి 16, ఆర్థోఫాక్స్ వాక్ వ్యాక్సిన్లను పిల్లలకు కూడా ఇవ్వవచ్చు.

### వ్యాక్సిన్ అసమానతలు

2022లో ఎంపాక్స్ సోకిన సమయంలో, కోవిడ్ లేదా ఇతర మహమ్మారుల సమయంలో ధనిక దేశాలు పేటెంట్ల పేరుతో వ్యాక్సిన్లను అభివృద్ధి చేసి

## భద్రాచలం ప్రధాన అర్చకుడి సస్పెన్షన్

భద్రాచలం, భద్రాచలం ఆలయ ప్రధానార్చకుడిపై సస్పెన్షన్ వేటు పడింది. వరకట్నంతో పాటు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారన్న ఆయన కోడలి ఫిర్యాదుతో ప్రధానార్చకుడు పొడిచేటి సీతారామానుజాచార్యులు, అతని దత్తత కుమారుడు సీతారాంను ఆలయ ఈవో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సీతారామానుజాచార్యులకి కొడుకులు లేకపోవడంతో సీతారాంను కొన్ని సంవత్సరాల క్రితం దత్తత తీసుకున్నారు. తాడేపల్లిగూడెంకు చెందిన యువతితో 2019లో వివాహం జరిపించారు. వివాహం అయిన కొన్నాళ్ల నుంచి ఆమెకు వరకట్న వేధింపులు మొదలు అయ్యాయి. దీంతో మామ సీతారామానుజాచార్యులు తరుచూ వేధిస్తున్నారంటూ తాడేపల్లిగూడెం పోలీస్‌స్టేషన్‌లో కోడలు ఫిర్యాదు చేసింది. తన శరీరాన్ని అసభ్యంగా తాకేవాడని.. ఇబ్బందులు పెట్టేవాడని తీవ్ర ఆరోపణలు చేసింది. భర్త, అత్తామామలు, ఆడపడుచులు అదనపుకట్నం కోసం..వేధించేవారని ఫిర్యాదులో పేర్కొంది.. రూ.10లక్షలు తీసుకురావాలని, లేకుంటే.. భర్తకు వేరే పెళ్లి చేస్తామని కొట్టి, బెదిరించేవారని బాధితురాలు పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు తాడేపల్లిగూడెంలో సీతారామానుజాచార్యులు సహా 8మందిపై కేసు నమోదైంది. పలు సెక్షల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. సీతారామానుజాచార్యులు, అతని దత్తత కుమారుడు సీతారాం పరారీలో ఉన్నారని ఇద్దరి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.కాగా, భద్రాచలం ప్రధానార్చకుడు సీతారామానుజాచార్యులుకి మొదటి నుంచి వివాదాస్పదుడనే పేరుంది. తొమ్మిదేళ్ల క్రితం ఆలయంలో అభరణాలు మాయమై ప్రత్యక్షమైన ఘటనలో శాఖాపరమైన చర్యలు ఎదుర్కొన్నారు. ఇటీవల ఓ ప్రైవేటు సంస్థ నిర్వహించిన ఖగోళ యాత్రలో పాల్గొని దేవాదాయశాఖ, దేవస్థానం మార్గదర్శకాలను ఉల్లంఘించారని తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు.

## రద్దయ్యే రాష్ట్ర అసెంబ్లీలు ఇవే..

న్యూఢిల్లీ,తీవ్ర వివాదాస్పదమైన జమిలి ఎన్నికల దిశగా కేంద్ర ప్రభుత్వం బుధవారం కీలక అడుగు వేసింది. దీని అమలు తీరుపై ఎన్నో సందేహాలు ఉన్నా.. ఇదేదో చాలా సింపుల్ వ్యవహారంగా కేంద్రం భావిస్తున్నట్టు కనిపిస్తున్నది. వాస్తవానికి మంగళవారం మీడియాతో మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా.. ఈ పదవీకాలంలోనే జమిలి ఎన్నికలను అమల్లోకి తీసుకొస్తామని ప్రకటించారు. ఆ మరుసటి రోజే కేంద్రం.. రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫారసులను ఆమోదించింది.లోక్‌సభ, వివిధ రాష్ట్రాల అసెంబ్లీలు, దేశవ్యాప్తంగా ఉన్న స్థానిక సంస్థలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు తగిన సిఫారసులు చేయాలంటూ గత మోదీ ప్రభుత్వం కోవింద్ కమిటీని కోరింది. ఈ నేపథ్యంలో చర్చలు నిర్వహించిన కమిటీ.. తన సిఫారసులను గత లోక్‌సభ ఎన్నికలకు ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించింది. తొలుత లోక్‌సభ, అసెంబ్లీలకు ఒక విడుతలో ఎన్నికలు నిర్వహించడం, తదుపరి వంద రోజులలోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడం ద్వారా జమిలి సాధ్యపడుతుందని కోవింద్ కమిటీ పేర్కొన్నది. జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే రాజ్యాంగంలో పలు కీలక సవరణలు చేయాల్సి ఉంటుంది. తొలి విడుతలో లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడానికి రాజ్యాంగ సవరణలు అవసరమైనప్పటికీ.. పార్లమెంటు ఆమోదం పొందితే రాష్ట్రాల ర్యాటిఫికేషన్ అవసరం ఉండదు. అయితే.. వంద రోజుల తర్వాత నిర్వహించే స్థానిక ఎన్నికలకు మాత్రం కనీసం సగం రాష్ట్రాలు ఆమోదం తెలపాల్సి ఉంటుంది.బీజేపీకి లోక్‌సభలో సొంతంగా 240 సీట్లు ఉన్నాయి. సొంతగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకోలేని స్థితిలో టీడీపీ, జనతాదళ్ (యూ), లోక్ జనశక్తి పార్టీ (రాంవిలాస్) వంటి పార్టీల మద్దతు ఆధారంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జమిలి ఎన్నికలకు ఈ పక్షాలు మద్దతు ఇవ్వడంపై సందేహాలు ఉన్నాయి. కానీ.. బీజేపీ మాత్రం ఈ విషయంలో ఎన్డీయే పక్షాలన్నీ బీజేపీకి మద్దతుగా ఉన్నాయని, ఈ సంస్కరణల ప్రక్రియకు తమకు తగినంత సంఖ్యాబలం ఉన్నదని చెబుతున్నది.కేంద్రం భావిస్తున్నట్టు 2029 ఎన్నికల నాటికి జమిలి ప్రక్రియ అమల్లోకి రావాలంటే.. అందుకు ఏర్పాట్లు ఇప్పటి నుంచే మొదలు పెట్టాల్సి ఉంటుందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. లోక్‌సభ, అసెంబ్లీల కాలపరిమితులను పార్లమెంటు సవరించిన తర్వాత అనేక రాష్ట్రాల అసెంబ్లీలు తమ కాలపరిమితికంటే ముందే 2029లో రద్దవుతాయి. వాటికి 2029 లోక్‌సభ ఎన్నికలతోపాటే పోలింగ్ నిర్వహిస్తారు. జమిలి ఎన్నికలకు మార్గదర్శిక ప్రణాళికను ప్రతిపాదించిన కోవింద్ కమిటీ దీనికి ఎప్పుడు సిద్ధపడతారనే అంశాన్ని కేంద్ర ప్రభుత్వానికే వదిలిపెట్టింది. గత ఏడాది పది రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అవి మళ్లీ 2028 నాటికి ఎన్నికలకు వెళతాయి. అనంతరం ఏర్పడే కొత్త ప్రభుత్వాల పదవీకాలం సుమారుగా ఏడాదికి అటూ ఇటూగా ఉండొచ్చని తెలుస్తున్నది. వాటిలో హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, తెలంగాణ, మిజోరం, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ ఉన్నాయి.ఉత్తరప్రదేశ్, పంజాబ్, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు మళ్లీ 2027లో నిర్వహించనున్నారు. అంటే.. ఆ రాష్ట్రాల్లో ఏర్పడే కొత్త ప్రభుత్వాలు సుమారు రెండేళ్లు అధికారంలో ఉంటాయి. ఇక పశ్చిమబెంగాల్, తమిళనాడు, అసోం, కేరళ అసెంబ్లీ ఎన్నికలు 2026లో నిర్వహించనున్నందున వాటి పదవీకాలం మూడేళ్లకు పరిమితమవుతుంది. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానాకు మాత్రం జమిలితో ప్రభావితం కావని చెబుతున్నారు. ఉదాహరణకు 2029 నుంచి జమిలి ఎన్నికలను అమల్లోకి తెచ్చారనుకుంటే.. లోక్‌సభ లేదా రాష్ట్ర అసెంబ్లీలు ఐదేళ్ల పదవీకాలానికి ముందే రద్దయితే తాజాగా ఎన్నికలు నిర్వహిస్తారు. వాటిని మధ్యంతర ఎన్నికలు అంటారు. మధ్యంతర ఎన్నికల్లో గెలిచే ప్రభుత్వానికి ఐదేళ్లూ పదవీకాలం ఉండదు. రద్దయిన ప్రభుత్వానికి మిగిలి ఉన్న పదవీకాలమే కొత్త ప్రభుత్వానికి వర్తిస్తుంది. అది ఏడాది కావచ్చు.. రెండేళ్లు కావచ్చు.. తదుపరి సార్వత్రిక జమిలి ఎన్నికల్లో మళ్లీ ఆ ప్రభుత్వం ప్రజా తీర్పు కోరాల్సి ఉంటుంది. ప్రతిపక్ష పార్టీలు ప్రవేశపెట్టే అవిశ్వాస తీర్మానాలు నెగ్గినా ఇదే పరిస్థితి ఉంటుంది. దాని వల్ల అకారణంగా అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టే అవకాశం ఉండదనేది ప్రభుత్వ వర్గాల వాదన.ఇప్పుడు లోక్‌సభ, రాజ్యసభల్లో బీజేపీకి ఉన్న సంఖ్యాబలం రీత్యా కీలక బిల్లులు ఆమోదం పొందడంలో ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకతను మోదీ ప్రభుత్వం ఎదుర్కొంటున్నది. జమిలి ఎన్నికలను ప్రతిపక్షాలు గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. ఇది అంతిమంగా అధ్యక్ష పాలనకు దారి తీసే అవకాశం ఉందన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నాయి. ఇది సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసే అవకాశం ఉన్నదని చెబుతున్నాయి.

## చంద్రబాబు కూటమి పాలన అట్టర్ ఫ్లాప్

అమరావతి,ఏపీలో కూటమి ప్రభుత్వం వందరోజుల పాలన అట్టర్‌ఫ్లాప్ అని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి విమర్శించారు. తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల విజయవాడను ముంచెత్తిన వరదల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. బాధితులకు ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. సుమారు మూడు లక్షల మంది వరద ప్రభావానికి గురికాగా వారికి సహాయ, సహకారాలు అందించలేక పోయారని వెల్లడించారు. చంద్రబాబు నివాసం నీటిలో మునిగిపోవడంతో అక్కడికి వెళ్లలేక కలెక్టరేట్‌లో ఉండి సమీక్షల పేరిట కాలయాపన చేశారని ఆరోపించారు.

# ఐదుగురు మంత్రులతో సీఎంగా అతిషి ప్రమాణం..!



న్యూఢిల్లీ, ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిషి ఈ నెల 21న ప్రమాణస్వీకారం చేయనున్నారు. సీఎంతో కలిపి ఐదుగురు నేతలు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. ఇందులో గోపాల్ రాయ్, కైలాష్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్ కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేయబోతున్నారు. ఈ సారి కొత్తగా ముఖేష్ అహ్లావత్ సైతం కేబినెట్‌గా ప్రమాణం సైతం ప్రమాణం చేయనున్నట్లు సమాచారం. ఆయన సుల్తాన్‌పురి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. అరవింద్ కేజ్రీవాల్ కేబినెట్‌లో మంత్రిగా కొనసాగిన అతిషి సీఎంగా నియామకయ్యారు. సీఎంతో పాటు మంత్రులు సైతం ఈ నెల 21న ప్రమాణస్వీకారం చేస్తారని ఆమ్ ఆద్మీ పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామాతో పాటు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రతిపాదనలు పంపిన విషయం తెలిసిందే. ఆ ప్రతిపాదనలకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. కేజ్రీవాల్ తన రాజీనామాతో పాటు కొత్త సీఎంగా అతిషి పేరును ప్రతిపాదిస్తూ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ఎల్‌జీకి ప్రతిపాదనలు అందజేశారు. అలాగే, కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు సైతం ప్రతిపాదనలు పంపారు. రాష్ట్రపతి ఆమోదం నేపథ్యంలో శనివారం ప్రమాణస్వీకారం తేదీని ఎల్‌జీ స్వచ్ఛంగా నిర్ణయించారు. కేజ్రీవాల్ రాజీనామా నేపథ్యంలో సాంకేతికంగా మంత్రివర్గం మొత్తం రద్దవుతుంది. దాంతో అతిషితో పాటు మంత్రివర్గం సైతం ప్రమాణం చేయనున్నది. గోపాల్ రాయ్, కైలాష్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్ కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. వీరితో పాటు పలువురు ఎమ్మెల్యేలకు తొలిసారిగా కేబినెట్ బెర్తులు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# రాహుల్ గాంధీకి లేఖ రాసిన హరీశ్‌రావు..




హైదరాబాద్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మాజీమంత్రి, సిద్దిపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తాజాగా లేఖ రాశారు. రాహుల్ గాంధీతోపాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కూడా ఆయన బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై వెంటనే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలంటూ ఆ లేఖలో హరీశ్ రావు డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష, వ్యాఖ్యలను అరికట్టాలంటూ లేఖలో హరీశ్ రావు రిక్వెస్ట్ చేశారు.'సీఎం రేవంత్ రెడ్డి వాడుతున్న భాష, వ్యాఖ్యలను కట్టడి చేయండి. అటువంటి వ్యాఖ్యలు రాజకీయాల్లో వాడటం అంత మంచిదికాదు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ఏ మాత్రం పాటించడంలేదు. మాజీ సీఎం కేసీఆర్ పై ఆయన ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇవన్నీ కూడా సీఎం రేవంత్ రెడ్డి దిగజారుడు తనానికి అత్యంత నిదర్శనం. రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు తీవ్రవాది అంటూ వ్యాఖ్యలు చేసినప్పుడు కాంగ్రెస్ వెంటనే స్పందించి, దేశవ్యాప్తంగా నిరసనలను చేపట్టింది. రాజ్యాంగ విలువలను దిగజారుస్తూ మాట్లాడుతున్నారంటూ నాడు ఖండించింది. రాజకీయాల్లో ఇటువంటి దిగజారుడు విమర్శలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామంటూ కాంగ్రెస్ పేర్కొన్నది. ఇప్పుడు అదేవిధంగా వ్యాఖ్యలు చేస్తున్న రేవంత్ రెడ్డిపై చర్యలేవీ? ఇది కాంగ్రెస్ పార్టీ డబుల్ స్టాండర్డ్స్ కు నిదర్శనమేగా?ఢిల్లీలో ఒక రూల్.. గల్లీలో మరో రూల్ ఫాలో అవుతారా? ఈ విధంగా డబుల్ రోల్స్ ప్లే చేయడం కాంగ్రెస్ కే చెల్లుతుంది. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా ఉన్నాయి. కాంగ్రెస్ తన నైతిక ప్రమాణాలను పాటించకుండా ఇతరులకు నీతులు చెప్పడం చూస్తుంటే నవ్వొస్తుంది. కాంగ్రెస్ హైకమాండ్ అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను. కేసీఆర్ ను రాళ్లతో కొట్టాలంటూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇటువంటి వ్యాఖ్యలను కాంగ్రెస్ హైకమాండ్ సమర్థిస్తుందా? రేవంత్ రెడ్డి ఆ విధంగా వ్యవహరిస్తూ తన స్థాయిని దిగజార్చుకుంటున్నారు.రాజ్యాంగాన్ని పరిరక్షిస్తావంటూ పదే పదే పేర్కొనే రాహుల్ గాంధీ.. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను సమర్థిస్తున్నారా? పోలీసులను అడ్డుపెట్టుకుని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలపై నిరాధార కేసులు పెట్టి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. ఇది అత్యంత దుర్మార్గం. రేవంత్ నాయకత్వంలో రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుంది. వెంటనే రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ హైకమాండ్ చర్యలు తీసుకోవాలి' అంటూ హరీశ్ రావు ఆ లేఖలో పేర్కొన్నారు.

# వాసవి టవర్స్ పై హైడ్రా ఆరా..?

హైదరాబాద్,నోయిడా ట్విన్ టవర్స్ తరహాలోనే బాచుపల్లిలోని కోమటికుంట చెరువులో అక్రమంగా నిర్మించిన వాసవి టవర్స్ ను కూల్చే దిశగా హైడ్రా ప్రణాళికలను సిద్ధం చే స్తున్నట్టు తెలిసింది. కోమటికుంటలోకి వచ్చిన వాసవి కన్‌స్ట్రక్షన్స్‌లోని 8, 9 బ్లాక్‌లపై పూర్తి స మాచారాన్ని సేకరిస్తున్నట్టు సమాచారం. అయి తే, వాటిపై చర్యలు తీసుకునే ముందు లీగల్ స మస్యలు తలెత్తకుండా అన్నిరకాల సమాచార సే కరణలో హైడ్రా ఉన్నట్టు సమాచారం. నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలో ఏడు ఎకరాల్లో విస్తరించిన 'కోమటికుంట' చెరు వు (లేక్ ఐడి 2822) ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో కి వచ్చేట్టుగా 'వాసవి కన్‌స్ట్రక్షన్ ' 8, 9 బ్లాక్‌ల నిర్మాణాలను చేపట్టారనేది హైడ్రాకు ఫిర్యాదు అందినట్టు తెలిసింది. 2022వ సంవత్సరం నుం డి కోమటికుంట ఎఫ్‌టిఎల్‌లో మట్టినింపడం, షెడ్లు వేస్తూ చివరకు బహుళ అంతస్థుల భవనాల్లోని 8,9 బ్లాక్‌ల నిర్మాణాలు చేపట్టినట్టు స్థానికులు పలువురు లిఖిత పూర్వకంగా హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన హైడ్రా.. వాసవి నిర్మాణాల్లోని 8, 9 బ్లాక్‌లు, వాటి నిర్మా ణ అనుమతులు, ఎన్‌ఓసిలు, క్లారిఫికేషన్స్, కో మటికుంట విస్తీర్ణం, ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ హ ద్దులు, ఏదేని న్యాయపరమైన లిటిగేషన్స్‌కు సంబంధించిన సమాచారాన్ని సేకరించడంలో హైడ్రా ఉన్నట్టు తెలిసింది. ఇందులో భాగంగానే నిజాంపేట్, జీహెచ్‌ఎంసి మునిసిపల్‌తో పాటు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సాంకేతిక పరమైన, నిర్మాణఅనుమతులపైనా సమగ్రంగా చర్చిస్తున్నట్టు తెలిసింది.

నిమిషాల్లోనే..

బహుళ అంతస్థుల భవనాలను కేవలం కొద్ది నిమిషాల్లోనే నేలమట్టం చేసేలా, సమీపంలోని భవనాలకు ఏలాంటి ఇబ్బంది లేకుండా కూల్చివేతలు జరిగేలా కొత్త టెక్నాలజీని, యంత్రాలను అందుబాటులోకి తీసుకురావాలని హైడ్రా నిర్ణయించినట్టు తెలిసింది. కోమటికుంట చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలోకి వచ్చే 8,9 బ్లాక్‌లను నోయిడాలోని ట్విన్ టవర్స్ తరహాలోనే చర్యలు తీసుకునే యోచన చేస్తున్నప్పటికీ లీగల్ సమస్యలను క్లీయర్ చేసుకునే దిశగా చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. 2022లోనే ఇరిగేషన్ అధికారులు ఈ నిర్మాణ సంస్థ యాజమాన్యంపై పోలీసులకు ఫిర్యాదులు చేసినట్టు కూడా హైడ్రాకు సమాచారం చేరినట్టు తెలిసింది. గతంలో నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్



కూడా 8వ బ్లాక్ నిర్మాణం చేయవద్దని నోటీసులు ఇచ్చినట్టు హైడ్రాకు నివేదిక అందినట్టు అధికార వర్గాల అభిప్రాయం. నిజాంపేట్ కమిషనర్ కూడా చర్యలు తీసుకునే దిశగా పోలీసుల సహకారం గతంలో కోరినట్టు స్థానికులు హైడ్రాకు సమాచారమిచ్చారనేది తెలిసింది. వీటన్నిటిని పరిగణలోకి తీసుకుని న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలతో వాసవికి చెందిన 8, 9 బ్లాక్‌లపై చర్యలు తీసుకునే దిశగా హైడ్రా యోచిస్తున్నట్టు సమాచారం.

ఇదీ కోమటికుంట

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి మండలం, గ్రామంలోని కోమటికుంట (ఐడి నెం.2822) చెరువులో నీరు విస్తరిత ప్రాంతం 2.100 ఎకరాలు. చెరువు ఎఫ్‌టిఎల్ వరకు విస్తరిత ప్రాంతం 7.650 ఎకరాలుగా ఉన్నట్టు హెచ్‌ఎండిఏ లేక్ ప్రొటెక్షన్ కమిటీ నమోదు చేసింది. గత ఏడాది నవంబర్ 2023లో ఇరిగేషన్ అధికారులు సర్వే నిర్వహించి హద్దులు ఖరారు చేశారు. కోమటికుంట చెరువు ఎఫ్‌టిఎల్ నుంచి బఫర్ జోన్ 9 మీ.లు (30 అడుగులు)గా ఉన్నట్టు జీఓ నెం. 168 ద్వారా వెల్లడించింది. ప్రస్తుతం కోమటికుంట చెరువు ఆనవాళ్ళు కూడా కనుమరుగయ్యే పరిస్థితికి చేరింది. మొత్తం పూడ్చివేతలతో కుచించుకుపోయింది. చెరువు మధ్యలోకి కాంపౌండ్ వాల్స్ వచ్చాయి. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ల పరిధిలోకి వాసవి కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన 8, 9 బ్లాక్‌లు వస్తున్నట్టు హైడ్రాకు ఫిర్యాదులు అందుతున్నాయి. దీంతో చర్యల దిశగా హైడ్రా యోచిస్తున్నట్టు తెలిసింది.

# బీజేపీ ఎమ్మెల్యేపై రేప్ కేసు...



బెంగళూర్ :బీజేపీ ఎమ్మెల్యే మునిరత్నపై అత్యాచారం కేసు నమోదైంది. బాధితురాలిని ముత్యాలనగర్‌లోని ఓ గోడౌన్‌లోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు మహిళ పేర్కొన్నారు. విషయం బయటకు వస్తే తనను చంపేస్తానని నిందితుడు బెదిరించాడని మహిళ తెలిపారు.మరో కేసులో శిక్ష అనుభవిస్తున్న బీజేపీ ఎమ్మెల్యే మునిరత్నపై అత్యాచారం కేసు నమోదైంది. మహిళా సామాజిక కార్యకర్తపై అత్యాచారం చేసిన కేసులో కర్ణాటక పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ఓ కాంట్రాక్టర్‌పై కుల దూషణలు, బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణలపై ఎమ్మెల్యే మునిరత్న ప్రస్తుతం బెంగళూరు సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. మునిరత్న బెయిల్ పిటిషన్‌పై ప్రత్యేక కోర్టు తన నిర్ణయాన్ని గురువారానికి రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేకు బెయిల్ వస్తే సెంట్రల్ జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే అత్యాచారం కేసులో మరోసారి అరెస్ట్ చేస్తారని పోలీసు వర్గాలు తెలిపాయి. కోర్టు బెయిల్ నిరాకరిస్తే, కేసులో బాడీ వారెంట్‌పై పోలీసు కస్టడీలోకి తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మహిళా సామాజిక కార్యకర్త ఫిర్యాదు మేరకు రామనగర జిల్లా కగ్గలిపుర పోలీసులు మునిరత్నపై గురువారం మరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.తనకు ప్రజా జీవితంలో మునిరత్న పరిచయమయ్యాడని ఫిర్యాదుదారు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మొబైల్ ద్వారా ఆమెకు కాల్స్ చేస్తూ సాన్నిహిత్యం పెంచుకున్నాడు. ఆమెను ముత్యాలనగర్‌లోని ఓ గోడౌన్‌లోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు మహిళ పేర్కొన్నారు.విషయం బయటకు వస్తే తనను చంపేస్తానని నిందితుడు బెదిరించాడని ఫిర్యాదుదారు తెలిపారు.వివిధ ప్రైవేట్ రిసార్ట్స్‌లోని వ్యక్తులను హనీట్రాప్‌కు బలవంతం చేశారని బాధితురాలు పేర్కొంది. 'హనీ ట్రాప్‌లు వేయమని బీజేపీ ఎమ్మెల్యే నన్ను బలవంతం పెట్టారు. ఈ పని చేయమని, లేదంటో చంపేస్తానని బెదిరించాడు' అని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. కగ్గలిపుర పోలీసులు అతని సహచరులు ఆరుగురిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశారు. విజయ్‌కుమార్, కిరణ్, లోహిత్, మంజునాథ్, లోకితో పాటు మరో ఇద్దరు ఉన్నారు. బాధితురాలు బుధవారం అర్ధరాత్రి పోలీసులను ఆశ్రయించి డిప్యూటీ ఎస్పీ దినకర్ శెట్టి ఎదుట తన వాంగ్మూలాన్ని ఇచ్చింది. పోలీసులు గురువారం తెల్లవారుజామున ఐపీసీ సెక్షన్లు 354 (ఎ), 354 (సి), 308, 406, 384, 120 (బి), 504, 506 , 149 కింద కేసు నమోదు చేశారు.

# జానీ మాస్టర్ కేసులో ట్విస్ట్.. భార్యే పోలీసులకు పట్టించిందా?



హైదరాబాద్,పాపులర్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కేసు నిమిషానికో టర్న్ తిరుగుతోంది. తాజాగా జానీ మాస్టర్ అరెస్టు విషయంలో ఆయన భార్యే కీలక పాత్ర పోషించింది అనే విషయం బయటకు వచ్చింది. పోలీసులకు జానీ మాస్టర్ ను స్వయంగా ఆయన భార్యే పట్టించింది అనే వార్త ప్రస్తుతం వైరల్ అవుతుంది. అసలేం జరుగుతోంది? అనే వివరాల్లోకి వెళ్తే

జానీ మాస్టర్ ను పట్టించిన భార్య

అత్యాచార ఆరోపణలను ఎదుర్కొంటున్న జానీ మాస్టర్ అరెస్టు కాబోతున్నారనే వార్తలు వచ్చిన నేపథ్యంలో పరారయ్యారు. దీంతో పోలీసులు సపరేట్ గా టీములు పెట్టి మరీ అతన్ని వెతికే పనిలో పడ్డారు. ఎట్టకేలకు అతను గోవాలో ఉన్నాడు అనే సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. దీంతో ఒక లాడ్జిలో శేఖర్ మాస్టర్ పోలీసుల చేతికి చిక్కారు. మరోవైపు నర్సింగ్ పోలీస్ స్టేషన్లో జానీ మాస్టర్ భార్య ఆయేషా రచ్చ చేసింది అంటూ వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ షాకింగ్ విషయం బయటకు వచ్చింది. జానీ మాస్టర్ భార్య స్వయంగా తన భర్తను పట్టించిందనే వార్త ఇప్పుడు వైరల్ అవుతోంది. అసలు జానీ మాస్టర్ ఎక్కడ ఉన్నాడు అనే విషయాన్ని ఎస్ఒటి పోలీసులకు చెప్పి, పోలీసులు అతన్ని అరెస్ట్ చేయడంలో సహాయం చేసిందట. అయితే ఈ విషయం తెలిసిన నెటిజెన్లు తప్పు చేయని వ్యక్తి ఎందుకు పారిపోయాడు? అసలు భార్యనే అతన్ని పట్టించడానికి గల కారణమేంటి? అనే విషయాలపై ఆరా తీస్తున్నారు.

పోలీస్ స్టేషన్లో జానీ మాస్టర్ భార్య రచ్చ

ప్రస్తుతం టాలీవుడ్ లో దుమారం రేపుతున్న జానీ మాస్టర్ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. గోవాలోని ఓ లాడ్జ్ లో జానీ మాస్టర్ ను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత అతన్ని అక్కడి కోర్టులో హాజరు పరిచి హైదరాబాద్ కు తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే అంతలోనే జానీ మాస్టర్ భార్య ఆయేషా పోలీస్ స్టేషన్ కు వెళ్లి రచ్చ రచ్చ చేయడం హాట్ టాపిక్ గా మారింది. పోలీస్ స్టేషన్ కి వెళ్ళిన మాస్టర్ భార్య ఆయన ఎక్కడ ? తనను చూడాలి అంటూ రచ్చ చేసినట్టుగా తెలుస్తోంది. అసలు విషయం ఏమిటంటే నార్సింగ్ పోలీస్ స్టేషన్లో జానీ మాస్టర్ ఉన్నాడు అంటూ ఫేక్ కాల్ రావడంతో ఆమె అక్కడికి చేరుకున్నట్టుగా తెలుస్తోంది. అయితే నిజం ఏంటో చెప్పిన పోలీసులు ఆమెకు సర్ది చెప్పి పంపించారు. తాజా సమాచారం ప్రకారం జానీ మాస్టర్ ఇంకా హైదరాబాద్ కు చేరుకోలేదని, గోవా నుంచి సిటీకి చేరుకోవడానికి ఇంకా టైం పడుతుందని చెప్పినట్టు సమాచారం. ఇక ఈ విషయం గురించి జానీ మాస్టర్ భార్య ఆయేషా మీడియాతో మాట్లాడడానికి నిరాకరించింది. కానీ ఫేక్ కాల్ రావడంతో విషయం ఏంటో కనుక్కోడానికే తను పోలీస్ స్టేషన్ కు వచ్చాను అని చెప్పింది. బాధితురాలు ఇచ్చిన కంప్లయింట్ లో జానీ మాస్టర్ తో పాటు ఆయేషా పేరు కూడా ఉందన్న విషయం తెలిసిందే. జానీ మాస్టర్ ను నేరుగా ఉ పర్పల్లి కోర్టులో పోలీసులు హాజరు పరిచే ఛాన్స్ ఉంది.

# చంద్రబాబు వ్యాఖ్యలతో ప్రజల్లో గందరగోళం

అమరావతి: తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వును వినియోగించారన్న సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారాయి. ఈ వివాదంతో అటు వైసీపీ, టీడీపీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ తరుణంలో టీటీడీ బోర్డు మాజీ మెంబర్ రమణ కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న బటర్ ఆయిల్‌తో లడ్డూ ప్రసాదం తయారు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. తిరుమలలో మాజీ ఈవో ధర్మారెడ్డి వచ్చాకే నెయ్యి గోల్‌మాల్ జరిగిందని దుయ్యబట్టారు. టీటీడీ రూల్స్‌ను పక్కనపెట్టి ట్రేడర్స్‌ను తీసుకొచ్చారన్నారు. ఢిల్లీ నుంచి ఆల్ఫా అనే సంస్థను తిరుమలకు తీసుకొచ్చారని.. ఆల్ఫా కంపెనీ విదేశాల నుంచి బటర్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంది. బటర్ ఆయిల్‌లో గేదె, ఆవు, జంతువుల నెయ్యి కలిసి ఉంటుంది. బటర్ ఆయిల్‌తో తిరుమల లడ్డు ప్రసాదం తయారు చేశారు. ఆవు నెయ్యి కాకపోవడంతో లడ్డు నాణ్యత పూర్తిగా తగ్గిపోయింది. మాజీ ఈవో ధర్మారెడ్డి కమిషన్ కోసం కక్కుర్తిపడి, భక్తుల మనోభావాలను దెబ్బతీశారని టీటీడీ బోర్డు మాజీ మెంబర్ రమణ ధ్వజమెత్తారు. మరోవైపు తిరుమల లడ్డూకు నెయ్యి సరఫరా చేసే సరఫరాదారుల్లో ఒకరు కల్తీ నెయ్యిని సరఫరా చేస్తున్నట్టు టీటీడీ ఈ ఏడాది జూలైలో అధికారికంగా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఒక కంపెనీని సైతం బ్లాక్ లిస్టులో పెట్టామని కూడా పేర్కొంది. తిరుమల లడ్డూకి వినియోగించేది జంతువుల కొవ్వా? ఆవు నెయ్యా? ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యల తర్వాత భక్తుల్లో నెలకొన్న ప్రశ్న ఇది. గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డు ప్రసాదం తయారీలో ఆవు నెయ్యికి బదులు జంతువుల కొవ్వు వినియోగించారని మండిపడ్డారు సీఎం చంద్రబాబు. ఈ వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఇక లడ్డూ ప్రసాదంపై సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు టీటీడీ మాజీ ఛైర్మన్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మండిపడ్డారు. దీనిపై తన కుటుంబంతో సహా ప్రమాణం చేయడానికి సిద్ధమేనని చంద్రబాబుకు సవాల్ విసిరారు వైవీ సుబ్బారెడ్డి. తిరుమల లడ్డూ తయారీలో చాలా జాగ్రత్త తీసుకుంటారు. తిరుమల లడ్డూకు ప్రతీ రోజూ 300-500 లీటర్ల నెయ్యిని వినియోగిస్తుంది టీటీడీ. టీటీడీ మార్కెటింగ్ విభాగం ద్వారా నెయ్యిని కొనుగోలు చేస్తోంది. ప్రతి 6 నెలలకొకసారి టెండర్లు పిలిచి ఇ-ప్రోక్యూర్‌మెంట్ ద్వారా నెయ్యిని సమకూర్చుకుంటుంది. నెయ్యి నాణ్యతను పరీక్షించేందుకు ల్యాబ్ కూడా తిరుమలలోనే ఉంది. ఇన్ని అంచెలు దాటి కల్తీ నెయ్యి, అది కూడా జంతువుల కొవ్వు నుంచి తీసింది వాడటం అనే టాపిక్ భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది. 2021 మార్చి వరకు టీటీడీకి కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌కు చెందిన నందిని బ్రాండ్ నెయ్యి సరఫరా అయ్యేది. 2021 మార్చి లో జరిగిన టెండర్లలో ఒ-3 గా నిలిచింది. అయినా కూడా ఒ-1, ఒ-2 అనుమతితో కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ తిరుమలకు అవసరైన నెయ్యిలో కేవలం 20 శాతం సప్లై చేసింది. ఆ తర్వాత నుంచి మాత్రం టెండర్ పక్రియలోనే పాల్గొనలేదు. యూపీకి చెందిన ప్రీమియర్ ఒ-1 గా, ఒ-2గా ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేసేందుకు అర్హత పొందగా కేజీ



నెయ్యి రూ. 424 లు ప్రకారం టీటీడీకి సప్లై చేసేలా ఒప్పందం కుదుర్చుకుంది. అయితే ఈ ధరకు తమకు గిట్టుబాటు కాదంటూ కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ టెండర్ పక్రియలోనే పాల్గొనలేదు. టీటీడీకి నాణ్యమైన నెయ్యిని తక్కువ ధరకు సరఫరా చేయలేమని ఫెడరేషన్ తేల్చి చెప్పింది. దీంతో తక్కువ ధరకు నాసిరకం నెయ్యి కొనుగోలు చేస్తుందంటూ టీటీడీపై ఆరోపణలు వెల్లువెత్తాయి.

## జమిలి ఎన్నికలను స్వాగతించిన బిజెపి

హైదరాబాద్,జమిలి ఎన్నికలు జరపాలని నిర్ణయించడం స్వాగతించదగిన పరిణామంగా బిజెపి అభివర్ణించింది. దీంతో తరచూ ఎన్నికలు జరపాల్సిన ఆగత్యం రాదన్నారు. దేశ ఖజానాపై ఖర్చు తగ్గుతుందని అన్నారు. జమిలి ఎన్నికల నిర్వహణ అమలుకోసం కేంద్రం ఓ కమిటీని ఏర్పాటు చేయనుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖమంత్రి కిషన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా ఐదేళ్ల పాటు ఏదో ఒకచోట పోలింగ్ జరుగుతున్నందున ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం, తద్వారా విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేక ప్రభుత్వ నిర్ణయాలకు ఆటంకంగా మారాయన్నారు. కొన్నిసార్లు సాధారణ నిర్ణయాలు కూడా తీసుకోలేని పరిస్థితి ఏర్పడినట్లు చెప్పారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. అసెంబ్లీలు, పార్లమెంటుకు జరుగుతున్న ఎన్నికలకు ఫుల్‌స్టాప్ పెట్టి.. జమిలి ఎన్నికలు జరపాలని నిర్ణయించడం స్వాగతించదగిన పరిణామం అన్నారు. ఎన్నికల ర్యాలీలు, బహిరంగ సభల కారణంగా.. ట్రాఫిక్ జామ్, ధ్వనికాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. వేర్వేరుగా ఎన్నికల నిర్వహణ కారణంగా ఖజానాపై ఆర్థికంగా భారం పడుతోందని చెప్పారు. పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడంతో జరుగుతున్న ఖర్చు రూ.4,500 కోట్ల పైమాటేనన్నారు. జమిలి ఎన్నికల నిర్వహణపై కేంద్రమంత్రివర్గం తీసుకున్న నిర్ణయంపై.. దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందన్నారు. ప్రస్తుతం వ్యతిరేకిస్తున్న పార్టీలు త్వరలోనే దీనికి సహకరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూపై ఎఫ్ఐఆర్ నమోదు

బెంగళూర్: కేంద్ర మంత్రి, బీజేపీ నేత రవ్‌నీత్ సింగ్ బిట్టూపై బెంగళూర్‌లోని హై గ్రౌండ్స్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్‌ఐఆర్ నమోదైంది. కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కేంద్ర మంత్రిపై కాంగ్రెస్ నేతల ఫిర్యాదు ఆధారంగా ఆయనపై కేసు నమోదైంది. కాగా, కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ చేసిన వ్యాఖ్యలపై అంతకుముందు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు భగ్గుమన్నారు.ఢిల్లీలోని కేంద్ర మంత్రి నివాసం, కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. మంత్రి ఇంటి ముట్టడికి ప్రయత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీజేపీ నేతలు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశాయి. రాహుల్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాషాయ నేతలు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. కాగా, రాహుల్ గాంధీ భారతీయుడు కాదని, ఆయన తన జీవితకాలంలో అధిక సమయం విదేశాల్లోనే గడుపుతారని కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టూ అన్నారు.విదేశీ పర్యటనల్లో భారత్ గురించి తప్పుగా మాట్లాడతారని, ఆయనకు దేశం పట్ల ప్రేమ లేదని దుయ్యబట్టారు. వేర్పాటువాదులు, బాంబులు, తుపాకీలు తయారుచేసేవారు, మోస్ట్ వాంటెడ్ పీపుల్ వంటి వారు మాత్రమే రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ప్రశంసిస్తారని ఎద్దేవా చేశారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com